మద్రాస్ కౌన్సిల్‌లో
మంత్రుల స్థాయి
---2 వ పేజీ

ఆంధ్రపత్రిక.

ఇండియా రక్షణచట్టం
కొత్త ప్రభుత్వాలోచన
----3 వ పేజీ

316650

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 TUESDAY 10th September 1946 No 137 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

'అన్న, వస్త్రముల సమస్యలను ప్రజలే పరిష్కరింపగలరు'

మిత్రరాజ్యాల వ్యవస్థ సాధారణ సమితి సమావేశం వాయిదా

అక్టోబర్ 23-న జరగాలని అగ్రరాజ్య పంచక విదేశాంగమంత్రుల సిఫార్సు

పారిస్, సెప్టెంబర్ 9: అగ్ర రాజ్యపంచకం విదేశాంగ మంత్రులు ఈ ఉదయం నాలుగు గంటలసేపు సమావేశమై, ఈ నెల 23-న జరుగవలసిన మిత్రరాజ్యాల వ్యవస్థ సాధారణ సమితి సమావేశాన్ని అక్టోబర్ వరకూ వాయిదావేయడానికి సిఫార్సు చేసేందుకు నిశ్చయించారు.

సమావేశం జరిగే ప్రదేశం మార్పు విషయమై వీరు ఏమీ సిఫార్సు చేయలేదు.

అమెరికా రాజ్యాంగ కార్యదర్శి జేమ్స్ బైరన్స్ అక్షేపణ తెలుపుతున్నప్పటికీ, సమితి సమావేశాన్ని వాయిదా వేయవలసిందని మి. రా. వ్య. ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీని కోరడమైనట్లు తెలుస్తున్నది.

చైనా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, బెల్జియములు, పారిస్ సమావేశమూ, మి. రా. వ్య. సా. సమితి సమావేశమూ ఒక్కసారి జరగడం కష్టమని అభిప్రాయం పడుతున్నాయనీ, కనుక సమితి సమావేశాన్ని అక్టోబర్ 23-వ తేదీకి వాయిదా వేయడానికి అభ్యంతరత ఏమియైనా ఉంటుందా అనీ, ట్రిగ్వీలీని వెంటనే టెలిఫోన్‌ద్వారా కనుక్కోవలసిందని సమావేశంవారు మి. రా. వ్య. సా. సమితి అధ్యక్షుడు పాల్ హెన్రీస్పాన్స్‌ను కోరినట్లు అధికారరీత్యా ధృవపడింది.

విదేశాంగ మంత్రుల సంఘం వారు, శాంతి ఒడంబడికల తుది ముసాయిదాలను పరిశీలించేందుకూ, జర్మనీ సమస్యను చర్చించేందుకూ నవంబర్‌లో సమావేశం కావాలని నిశ్చయించబడినట్లు కూడా తెలియవచ్చింది.

కార్యదర్శి ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబరు 8: మిత్ర దేశముల ఎసెంబ్లీని నెలరోజులు వాయిదా వేయ సలహాచ్చు నిర్ణయమును 5 పెద్ద రాజ్యములు గావించెనని నేటిరాత్రి తెలుపగా మిత్రదేశముల సంస్థ సెక్రటరీ జనరలు ట్రెగివ్‌లైగా రిట్లనికి "5 పెద్దరాజ్యముల వారు సభను వాయిదా వేయవలెనని సలహా మాత్ర మివ్వగలుగుదురు. కాని మిత్రసంస్థలో చేరియున్న తక్కిన 46 దేశముల అభిమతమునుగూడ మనము విచారింపవలసియున్నది. మిత్రసంస్థ ఉన్నతాధికారుల సభ నొకదానిని సమావేశపరిచెదను. బహుశః సోమవారమునాడు నేనొక ప్రకటన చేసెదను."

యూనోకు భారతప్రతినిధులు

జిన్నాగారు కూడదన్న కారణంగా సయ్యద్ రజ ఆలీగారు, స్వంత కారణాల వల్ల కుంజ్రూగారూ, భారత ప్రతినిధులుగా ప్రపంచ రాజ్య సమితి సమావేశానికి హాజరు కాలేమని ప్రభుత్వానికి వ్రాసినారు.

సాధనములు ప్రభుత్వ హస్తాల్లో లేదని ప్రజానీకానికి గాంధిజీ హెచ్చరిక

ప్రతిఅంగుళం భూమినీ సాగుచేయాలనీ, ప్రతి వారూ నూలు తీయాలని సూచన

పండిట్ నెహ్రూ రేడియో ప్రసంగంమీద మహాత్ముని వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: గాంధిమహాత్ముడు నేటి సాయంకాలము ఉపన్యసించుచు జీవికకు అత్యవసరములైన అన్నము, బట్ట విషయమై ప్రస్తావించెను. గత సాయంత్రం గావించిన బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములో రాష్ట్రపతి పండిత నెహ్రూగారు గూర్చి ఈ విషయములను గూర్చి ప్రస్తావించెనని, ఆహారం పంపగల స్థితిలో నున్న విదేశములు దానిని భారత దేశం పంపవలెనని గూడ ఆయన విజ్ఞప్తి గావించియుండెనని చెప్పుచు మహాత్ముడిట్లనెను "ఆహారం పంపగల స్థితిలో నున్నవారు, పంపగోరువారు పంపినచో నాకెట్టి ఆక్షేపణ లేదు. కాని ఆహారమునకై విదేశములపై ఆధారపడియుండు నెడల భారతదేశము జీవింపజాలదని నేను నిశ్చయముగా చెప్పగలను. భారతదేశము తనకు కావలసిన ఆహారమునే తానే పండించుకొనగలదని మొదటినుండియు నేను వాదించుచుంటిని. నా బంధువులలో నొక్కరిదంటిదను ఒక అరగ్లాసోదరి

[2 పేజీ చూడుడు)

పరిషియా ప్రభుత్వంమీద కుట్ర

దక్షిణప్రాంతంలోషాహర్‌మహల్‌గవర్నర్‌అరెస్టు

టెహరాన్, సెప్టెంబర్ 8: దక్షిణ ఇరాన్లోని ఇస్పహాన్లో ఇరాన్ ప్రభుత్వంపై కుట్రకు సన్నాహం జరిగినట్లు కనుగొనబడిందనీ, సైనికశాసనం, కర్ఫ్యూ ఉత్తరువూ అమలుజరుపబడినాయనీస్థానిక పత్రికల విలేఖరులు ఇస్పహాన్ నుంచి వార్తలు పంపారు.

ఇరాన్ ప్రభుత్వ ముఖ్యులలో ఒకడైన ముజఫర్ ఫిరోజ్ రాకుమారుడు నిన్న ఇస్పహాన్‌వెళ్లి, అరెస్టు చేయబడిన వ్యక్తులను విచారించడంలోనూ, కుట్రవిషయమై దర్యాప్తు చేయడంలోనూ స్వయంగా పాల్గొంటున్నాడు.

ఇస్పహాన్ సమీపంలోని షాహర్‌మహల్ అనే భక్తియారీ ఆదివాసులజిల్లా పట్నం గవర్నర్ జహాన్‌షాభక్తియారీ కూడా అరెస్టు చేయబడినాడు. ఘర్షణలు తనే ప్రభుత్వంపై కుట్రకు సన్నాహాలు జరిగినమాట వాస్తవమేనని అతడు ముజఫర్ ఫిరోజ్ ముందు ఒప్పుకొన్నాడు. ఫిరోజ్ ఉత్తరువు ప్రకారం భక్తియారీ సోదరుడు అమీర్ బఖ్‌షాన్ భక్తియారీని కూడా ఖైదులో వేశారు.

ఇస్పహాన్ నగరవీధులలో తుదేపార్టి వారికీ డెమోక్రాట్‌పార్టీవారికీ జరిగిన సంఘర్షణలలో కొద్దిమందికి గాయాలు తగిలాయి.

గాంధిజీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8. ఇవాళ గాంధిజీని హిందూమహాసభాధ్యక్షుడు డాక్టరు శ్యాంప్రసాదముఖర్జీ, నళినిరంజన్ సర్కార్, సురేంద్రఘోష్‌గార్లు చూచినారు. వీరు బెంగాల్ మంత్రివర్గం విషయం చర్చించినట్లు తెలుస్తుంది.

బెంగాల్ ప్రధాని సుహ్రావర్దీ ఇవాళ మధ్యాహ్నం వైస్రాయిని కలుసుకున్నాడు.

అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశానికి ఢిల్లీలో ఏర్పాట్లు

వారంరోజులపాటు కేంద్రప్రభుత్వ కార్యస్థానంలో కాంగ్రెస్‌సభల కోలాహలం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: శుక్రవారం 23, 24 వ తేదీలలో ఇక్కడ జరుగు అఖిల భారత కాంగ్రెస్‌కమిటీ సమావేశమునకు విపులముగా ఏర్పాట్లు చేస్తున్నారు. సమావేశానికి ప్రేక్షకులకు ప్రవేశం ఉండదని స్థానిక కాంగ్రెసు కమిటీవారు ప్రకటించారు. పత్రికా విలేఖరులనుమాత్రం రానిస్తారు. కమిటీ సభ్యులుగాని కాంగ్రెసు ప్రముఖులకుమాత్రం ప్రత్యేకం ఆహ్వానాలు పంపుతారు.

సమావేశం రాజా కళాశాలా భవనంలో జరుగుతుంది. దాదాపు అయిదువందల మందికి ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. కళాశాల హాస్టల్ సభ్యులకు బస ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈనెల 20 వ తేదీనుంచే కాంగ్రెసు కోలాహలం ప్రారంభం అవుతుంది.

20 వ తేదీ కాంగ్రెసు నిబంధనావళి సంఘం సమావేశమౌతుంది. 21, 22 కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరుగుతుంది. 23, 24 కు అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభజరుగుతుంది. మర్నాడు వివిధ రాష్ట్రాల కాంగ్రెసుసంఘ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరుగును. 26 న పౌనవాజ్ ఏర్పాటుచేసిన జాతీయ వాలంటీరు దళములకు సంబంధించిన సమావేశం జరుగుతుంది.

రాజ్యాంగ పరిషత్తు

సమావేశాలు రహస్యంగా జరపడానికి ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8. రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు చాలాభాగం రహస్యంగా జరుగుతవనీ మొదటిరోజు సమావేశానికి మాత్రమే పత్రికా విలేఖరులు రానిస్తారనీ రూఢిగా తెలుస్తున్నట్లు యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

వంగరాష్ట్ర కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు యస్. యం. ఘోష్ హిందూమహాసభాధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద ముఖర్జీ, యన్. ఆర్. సర్కార్‌గార్లు ఆదివారం పండిట్ నెహ్రూను కలుసుకొని వంగరాష్ట్ర సమస్యను కలకత్తా సంక్షోభమును చర్చించారు. వీరివెంట శరత్ బోస్‌కూడా నెహ్రూవద్దకు వెళ్లారు.

సింధు అసెంబ్లీ కొయలిషన్ పార్టి ఉపనాయకుడు నిళల్‌దాస్ వజిరానీగారు నెహ్రూను కలుసుకొని సింధు పరిస్థితులు నివేదించారు.

నేపాల్ కౌన్సిల్ జనరల్ పండిట్ నెహ్రూను బసలో చూచారు.

ఒక్క ఆటంబాంబుతో 2 లక్షలప్రజల సంహారం

న్యూయార్క్, సెప్టెంబరు 8. జపానీస్‌లో ప్రయోగించిన ఆటంబాంబులలో ఒక బాంబు రెండు లక్షల మందిని సంహారం చేసినట్లు అమెరికను కళాశాలలసంఘం డైరెక్టరు డాక్టర్ స్నావ్‌లే ప్రకటించాడు. ఆ బాంబు బరువు 6½ పౌనులు అని మాత్రం చెప్పాడు గాని అది ఎక్కడ పడిందో మాత్రము చెప్పలేదు.

ఈ విషయమై అమెరికను ప్రభుత్వ యుద్ధశాఖా కార్యాలయంవారిని విచారించగా బాంబుకు సంబంధించిన వివరాలు అసలింతవరకూ వెల్లడి కాలేదనీ, బాంబు బరువు ఎంత ఉంటుందో తయారు చేసినవారికి తప్ప ఇతరు లెవ్వరికీ తెలియదనీ చెప్పారు.

డాక్టర్ స్నావ్‌లేగారు తమ కీ సంగతి ఎలా తెలిసిందో మాత్రం బయట పెట్టలేదు.

అఖిలఆసియా మహాసభ

వచ్చే జనవరి మాసాంతంలో న్యూఢిల్లీలో జరుపుటకు ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ప్రపంచశ్రమికుల సంఘం భారతదేశ శాఖయగు మహాన్యాన 1947 జనవరి మాసాంతంలో అఖిలఆసియా సమావేశము జరుగుతుంది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆసియాలోని స్వతంత్ర రాజ్యములకు ఆహ్వానాలు పంపుతారు. పరాధీన దేశములందలి జాతీయ నాయకులను మాత్రమే ఈ సమావేశానికి ఆహ్వానిస్తారు.

ఈ సమావేశానికి సోవియట్ ఏషియా రిపబ్లిక్కులనుకూడా ఆహ్వానిస్తారని తెలుస్తున్నది.

ఆసియాప్రజలందరికీ సంబంధించిన వివిధసమస్యలను ఈ సమావేశం చర్చిస్తుంది. స్వ. వి.

నెహ్రూ సూచనకు ఇండో-చైనా అధ్యక్షుని సుముఖత

పారిస్, సెప్టెంబరు 7: ఇండో చైనా వైట్‌నామ్ రిపబ్లికను ప్రభుత్వ అధ్యక్షుడు ప్రస్తుతం పారిసునగరంలో వున్నాడు. భారతజాతీయ ప్రభుత్వ ఉపాధ్యక్షుడైన పండిట్ నెహ్రూకు అభినందన సందేశాన్ని ఈ మధ్య పంపించాడు. పండిట్ నెహ్రూ ఈ సందేశానికి సమాధానం పంపుతూ, "మీ అభినందన సందేశానికి కృతజ్ఞుడిని. ఇవే మీకు నా ఆశీస్సులు. మీ ప్రజాస్వామ్య వైట్‌నామ్ ప్రభుత్వంతో స్వతంత్ర భారతదేశం సన్నిహిత సౌభ్రాతృత్వ సంబంధాలను స్థాపించుకోవాలని ఆశిస్తున్నాను."

వైట్‌నామ్ అధ్యక్షుడు ఇండియను యునైటెడ్ ప్రెసు విలేఖరికి ఒక ప్రత్యేక ఇంటర్‌వ్యూలో ఈ విధంగా తెలియజేస్తున్నాడు:

"ఆసియాఖండ రాజ్యాల సమావేశము జరపడం మంచిదని నెహ్రూ ప్రతిపాదిస్తున్నాడు. ఈ ప్రతిపాదన నాకు నచ్చింది. ఈ సమావేశానికి నేను స్వయంగా రాజాలకపోయి నప్పటికీ, వైట్‌నామ్ ప్రతినిధులు తప్పక హాజరవుతారు. భారతదేశంతో సన్నిహిత స్నేహ సంబంధాలను పాటించడానికి కృషి జరుగుతుంది"

పాలస్తీనాలో యూదుల దౌర్జన్య చర్యలు

రైలుమార్గాలపై, స్టేషనులపై పెద్దఎత్తున దాడి ప్రారంభం

హైఫాప్రాంతం చమురుయంత్రాలయవిధ్వంసం

జెరూసెలెం, సెప్టెంబరు 9. యూదు దౌర్జన్యవాదులు పెద్ద ఎత్తున రైల్వేలపై దాడి సాగింపనున్నారని ఇవాళ ఉదయం 4 గంటలకు ఒక 'సైరన్' హెచ్చరిక జరిగింది. బ్రహ్మాండమైనదాడులు అప్పుడే ప్రారంభమై సాగుతూ ఉన్నట్లు రైల్వే అధికారులు చెప్పారు.

8-9 అర్ధరాత్రివేళ జెరూసెలెంకు అయిదుమైళ్లదూరానఉన్న బాట్టియాపై ముందుదాడిజరిగింది. టెల్ అవీవ్‌కు దక్షిణముగాఉన్న రిహోవోత్, లిడ్డాకు సమీపములో ఉన్న కాల్మరీహ్‌మీద కూడా అదేసమయంలో జరిగినట్లు తెలుస్తుంది.

హైఫా చమురు యంత్రాలయములలో నిన్నను రెండు పెద్దప్రేలుడ్లు జరిగినవి. లోగడ ఒక రైల్వేబ్రిడ్జిని విధ్వంసం చేయడానికి కూడా ప్రయత్నం జరిగినట్లు అది ఫలించనట్లు తెలుస్తున్నది.

హైఫాకు మూడుమైళ్లదూరాన ఒక పిన్నల్ పెట్టెను పేల్చివేసినారు. ఇద్దరు గాయపడినారు. రైలుమార్గానికి కొంత నష్టం కలిగింది.

గాజారోడ్డులో బ్రిటిషుసైనికులు గస్తీ తిరుగుతూ ఉండగా, అయిదుగురు ఎకరో పిరిపై తుపాకులు కాల్చారు.

దక్షిణ ఇండియా రైల్వేసమ్మెస్థితి

మధుర, సెప్టెంబరు 8. సమ్మెదారులు చాలామంది, భారతప్రభుత్వప్రకటనను పురస్కరించుకొని, తిరిగి పనిలో చేరడానికి కుతూహలపడుతూ ఉన్నట్లురైల్వే మేనేజరు తెలుపుతూ ఉన్నాడు. దిండుగల్, ధనుష్కోడి, మరికొన్ని ఇతరస్టేషనులలో చాలామంది సమ్మెదారులు తిరిగి వచ్చి పనులలోచేరినారు.

మధ్యప్రాచ్యంలోసంగ్రామసన్నాహాలు

బ్రిటన్‌పై సోవియట్ సైనికపత్రిక ఆరోపణ

మాస్కో, సెప్టెం 8. మధ్యప్రాచ్యంలో-ట్రాన్స్‌జోర్డాన్, పాలస్తీనాలలో-బ్రిటన్ సంగ్రామ సన్నాహాలు చురుకుగా సాగిస్తున్నదని సోవియట్ సైనిక పత్రిక 'రెడ్ స్టార్'లో కర్నల్ టాల్‌ఖనావ్ ఒక వ్యాసం వ్రాశాడు.

ట్రాన్స్‌జోర్డాన్‌లో సైనికలక్ష్యాల నిర్మాణం జరుగుతున్నదనీ, బ్రిటిష్ సైనికవర్గం పాలస్తీనాను యుద్ధస్థావరంగా, మార్చివేసిందనీ టాల్‌ఖనావ్ వ్రాసినట్లు మాస్కో రేడియోలో చెప్పారు.

బ్రిటిష్‌వారి ఈ చర్యలు, తమ స్వాతంత్ర్యానికీ, శాంతికీ భంగకరాలని మధ్యప్రాచ్యప్రజలు గ్రహిస్తున్నారని కూడా టాల్‌ఖనావ్ వ్రాశాడు.

పోపు మతపీఠం పెట్టుబడిదారీ సంస్థ

పోపు మతపీఠం, వాటికన్, ప్రపంచంలోని పెద్దపెట్టుబడిదారీ సంస్థలలో ఒకటనీ, ఆ మాటకొస్తే పెట్టుబడిదారీ సంస్థలలో కల్లా అదే పెద్దదేమోననీ మాస్కో రేడియో వ్యాఖ్యాత మోరనావ్ ప్రకటించాడు. వాటికన్ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండడం పోయి చాలాకాలమైనదని అతడన్నాడు.

కమ్యూనిస్టుల అరెస్టు

మునిసిపల్ పరిషారి సందర్భములో, బెజవాడ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు ఆరుగుర్ని బెజవాడ పోలీసువారు ఆదివారం మధ్యాహ్నం అరెస్టుచేసినారు.

బాల్కన్ ప్రాంత రాజకీయ పరిస్థితి

న్యూయార్క్, సెప్టెంబరు 8. బాల్కన్‌ప్రాంతరాజకీయ పరిస్థితి విషయమై సమగ్ర విచారణ జరిపించాలని, మిత్రరాజ్యాల వ్యవస్థ భద్రతాసంఘం సమావేశం లేపు మళ్లీ ప్రారంభమై నప్పుడు, ఆస్ట్రేలియా ప్రతినిధి కోరనున్నట్లు తెలుస్తున్నది.

అక్కడి పరిస్థితి 'అంతర్జాతీయ సంఘర్షణ'కు దారితీసేటట్లున్నదని సోవియటు రష్యా పదే పదే ఆరోపిస్తున్నందున ఇతడు ఈ విధంగా కోరతాడని తెలుస్తున్నది. గ్రీసు ఆల్బేనియాల వివాద పరిష్కారానికి ఇదే ఉత్తమమార్గమని ఆస్ట్రేలియా ప్రతినిధి హాస్లిక్ సూచించాడు.

భద్రతాసంఘం లేపు సమావేశమైనప్పుడు గ్రీసు బాల్కన్ ప్రాంతశాంతికి ప్రమాదకరంగా ఉన్నదని యూక్రెన్ చేసిన ఫిర్యాదుపై చర్చతిరిగి ప్రారంభమౌతుంది.

ఈ ఫిర్యాదు సందర్భంలో ఆల్బేనియా అభిప్రాయం భద్రతాసంఘానికి తెలుపుతానేందుకు, ఆల్బేనియా ప్రతినిధికి అవకాశం ఇవ్వాలని సోవియట్ ప్రతినిధి గ్రోమీకో అభిప్రాయ పడుకున్నాడనీ, ఇందుకు ఇతరసభ్యులు కొందరు ప్రతికూలంగా ఉన్నారనీ తెలుస్తున్నది.

చైనా అంతర్యుద్ధం

లండన్, సెప్టెంబరు 8: 'కమ్యూనిస్టు బలగాలు టాటంగుపై ముట్టడిని విరమించకపోయేటట్లయితే, ఇక వారం 10 రోజులలో చైనా అంతర్యుద్ధం నిష్పరీతంగా పరిణమిస్తుందనీ, చైనా ప్రభుత్వ సేనలు యెనాన్‌పై దెబ్బకొడతాయనీ, చైనా కేంద్ర ప్రభుత్వ సైనిక కార్యాలయంనుంచి ప్రకటించబడింది.

కిందటి బుధవారంనాడు చైనా ప్రభుత్వసేనల దండనాయకుడు జనరల్ చెన్ చెంగ్, కమ్యూనిస్టులు కనక టాటంగ్ పై ముట్టడి విరమించక పోయేటట్లయితే తాము చహర్ రాష్ట్రంలోని కలన్‌పై దండయాత్రజరుపుతామని హెచ్చరించాడు.

నేనే మీరు ప్రతి దినమును ఉపయోగించు సిగరెట్టు..
T.125. Vol.
1
MEDIUM
de Luxe TENOR
MIO CIGARETTES
100% Pure Virginia
Tenor CIGARETTES
JAMES BARLTON LIMITED LONDON

గంటల పంచాంగం

వ్యయ సం॥ భాద్రపద శు॥ చతుర్దశి 1946 సం॥ సెప్టెం 10 మంగళవారం

మం॥ చతుర్దశి సా॥4-31ధని ఉ॥6-51 వర్జ్యం ప 2-0 ల 3-36 కు.

శు॥ పూర్ణిమ॥ సెప్టెం 11 బుధవారం

బు॥ పూర్ణిమ ప 3-29 శత ఉ 6-43 వర్జ్యం ప 12-58 ల 2-32 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ భాద్రపద శు॥ చతుర్దశి మంగళవారము

నెహ్రూ విజ్ఞప్తి

తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిత జవహరిలాలు నెహ్రూ అధికారము వహించిన ఆరవదినమురాత్రి భారతప్రజకు ఉపన్యసించెను. "భారతదేశము ముందుకు నడచుచున్నది. పాత వ్యవస్థ అంతరించుచున్నది. ఉపక్రమణాధికారము, మన ప్రజకు రానున్నది. చరిత్రను మనకిష్టము వచ్చినరీతిని దిద్దెదముగాక! ఈ మహోత్కృష్ట కార్యములో మన మందరము చేరి, భారతదేశమును మనము గర్వింప తగినదిగా చేసి, ప్రపంచదేశములలో ఉన్నతాధికారము వహించునట్లునూ, శాంతి, అభివృద్ధి రంగములందు,నాయకత్వము వహించునట్లును కృషి చేయుదుముగాక" యని అతడు విజ్ఞప్తిచేసెను. ఇటువంటి ఉదాత్తభావ ప్రపూర్ణమైన విజ్ఞప్తిని, ఒక కాంగ్రెసు అధ్యక్షుడే చేయగలదు. ఒక వర్గమునకు గాని, ఒక సంఘమునకు గాని, గాక భారతజాతి కంతకు ఆతడు విన్నపము చేసెను. "భక్తిపూర్వకమైన మనస్సుతో ముందు ఎదుర్కొనవలసిన గడ్డుసమస్యలను పరిష్కరించుటలో నాదేశీయుల సంపూర్ణసహకార ముండునను విశ్వాసముతో కార్యక్రమమున కుపక్రమించుచున్నాను." అని పదవీ స్వీకరణకు ముందు తెలిపిన సందేశము ననుసరించె శనివార మిచ్చిన సందేశమున్నది.

ఆతడు తాత్కాలిక ప్రభుత్వ కార్యవిధానమును గురించి ప్రసంగించలేదు. అది కాంగ్రెసు ఆశయముల ననుసరించే నిర్మింపబడగలదు. దేశము ఇంకనూ, స్వతంత్ర గమ్యస్థానము చేరలేదు. దానిని చేరుటకు ఇంకనూ ఆటంకములున్నవి, వాటన్నిటినీ అధిగమించుటకు సహకారము నివ్వవలసినదనే ఆతని ఉద్బోధ. ఆతడు చెప్పినట్లు, "ఈ తాత్కాలిక జాతీయప్రభుత్వము, ఒక పెద్దపథకములోని విభాగము మాత్రమే. స్వతంత్రభారతమునకు రాజ్యాంగనిర్మాణము చేయుటకు త్వరలో సమావేశము కానున్న పరిషత్తుకూడ, ఆపథకములోనిదే. సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధి త్వరలో లభించగలదను ఆశతోనే ఈప్రభుత్వములో చేరుట జరిగినది"

అందువల్ల దేశములో నున్న విభేదములు అంతరించి వివిధపక్షములు కలసి స్వతంత్రరాజ్యాంగమును నిర్మించుటకు సమావేశము కావలసియున్నది. ముస్లిము లీగు 16 జూను ప్రకటన ననుసరించి తాత్కాలిక ప్రభుత్వము స్థాపింపబడలేదని, 16 మే పథకమును త్రిరస్కరించినది. కాంగ్రెసు ఆ పథకమును పూర్తిగ అంగీకరించకపోవుటకూడ తిరస్కరణకు కారణమని తెలిపినది. పూర్తిగ అంగీకరించుచున్నామనిన కాంగ్రెసు కార్యవర్గము వార్ధా తీర్మానముద్వారా తెలిపినప్పటికికూడ వారినిసంతృప్తిపరచలేదు. పరిషత్తులో వ్యాఖ్యాన విషయమున అభిప్రాయభేదము వచ్చినఅంశములను ఫెడరల్ కోర్టుకు పంపబడునను రాజప్రతినిధిహామీ కూడ లీగుఅధ్యక్షునికి తృప్తి నివ్వలేదు. కాంగ్రెసుఅధికారము స్వీకరించినదినమును, "విచారదినము" గా ఎంచవలెనని ముస్లిములకు తాఖీదు నిచ్చెను. అయినప్పటికి, కాంగ్రెసు ఇంకనూ, లీగుసహకారమును కోరుచునే యున్నది. "రాజ్యాంగనిర్మాణ పరిషత్తులోని, వర్గములు, సెక్షనులగురించి, తీవ్ర వాదములు జరిగినవి. సెక్షను ప్రకారము వేరువేరు సమావేశములలో పాల్గొని, వర్గముల ఏర్పాటును గురించి ఆలోచింప సిద్ధముగనున్నాము. రాజ్యాంగ పరిషత్తును సంఘర్షణ రంగముగా చేయుట మాసంకల్పము కాదని నా పక్షమున, నా సహచరులపక్షమున, విస్పష్టము చేయుచున్నాను. మా అభిప్రాయముల బలవదంగీకారమునకు ప్రయత్నించము." అని పండిత నెహ్రూ మొన్నటి ఉపన్యాసములో స్పష్టీకరించెను. నెహ్రూ ఉపన్యాసములను, ప్రకటనలను, తమ వాదములను సమర్థించుకొనుటకు శ్రీ జిన్నాగారు పేర్కొనుచువచ్చిరి. ఇపుడు నెహ్రూగారే విస్పష్టమైన ప్రకటన చేసిరి. అంతే కాక ఆయన ఇట్లుకూడ చెప్పెను. "ఇదివరకంతా ఏమి జరిగినప్పటికీ, ఏ మాటలనినప్పటికీ, సహకారము చేయుటకు సిద్ధముగనే యున్నాము. ఏ విధమైన ముందు ఒప్పందములు లేకుండగనే రాజ్యాంగ పరిషత్తులో సమానులుగా, భాగస్వాములుగా పాల్గొనవలసినదిగా, మాతో ఏకీభవించనివారినికూడ ఆహ్వానించుచున్నాము." సహకారవాంఛ ఈషణ్మాత్రమున్ననూ, జిన్నాగారు తమ వైఖరిని మార్చుకొని, పరిషత్తులోను, ప్రభుత్వములోను పాల్గొనుటకు ఇంతకన్న కావలసినదిలేదు. ఆత్మవిశ్వాసము లేకపోయిన తప్ప నెహ్రూ ఆహ్వానమును అంగీకరించకతప్పదు. తమకనుకూలముగా సాగకపోయినపుడు విరమించుకొందుమని 16 మే పథకమును అంగీకరించుచూ జూన్ 6 వ తేదీన లీగు ప్రకటించినట్లు ఇపుడూ అదేవైఖరిని అవలంబించి, పరిషత్తులోనూ, ప్రభుత్వములోనూ పాల్గొనవచ్చును కదా? తనకు కావలసినదంతయు, ముందుగనే కాంగ్రెసు అంగీకరించవలెననిన తప్ప తమ విధానమును మార్చుకొనుటకు లీగుకు ఇది మహదవకాశము. పరిషత్తులో పరస్పరాంగీకారముతో ఒడంబడికకు రాగలమని కాంగ్రెసు ప్రకటించినపుడు, లీగుకు సందేహ మనవసరము. కాంగ్రెస్ మాత్రము వర్గీకరణకు, ముందే అంగీకరింపజాలదు. అవరోధములు కల్పింపకపోవచ్చును గాని, లీగుకు సాధనముగా వ్యవహరింపజాలదు. జిన్నాగారు, కాంగ్రెసుఅధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యక్షుడు అయిన, నెహ్రూ ఆహ్వానమును అంగీకరించు నో లేదో మూడవలసియున్నది. అంగీకరించనియెడల లీగు అడవులను పట్టవలసినదే. తాము పన్నిన వ్యూహములో ఇరుకునపడి, చూచుచు నిలబడవలెను.

ముస్లిములీగు ప్రతినిధులు వేరే పరిషత్తుగా సమావేశమై రాజ్యాంగమును తయారుచేసిననూ, అది లీగు కాన్సిలు సమావేశముగ నుండును గాని వేరుగ నుండదు.

తాత్కాలిక ప్రభుత్వము సంపూర్ణ స్వాతంత్ర్య యుతము కాదు. అయినప్పటికీ భారతదేశ పక్షమున ప్రతినిధులు అంతర్జాతీయ సమావేశములలో పాల్గొననున్నారు. మరొకరి అనుయాయులుగ గాక, కేవలము స్వతంత్ర ప్రతిపత్తి గల దేశమువలెనే వ్యవహరించుటగునని పండిత నెహ్రూ చెప్పెను. నేడు అగ్రరాజ్యములు తమ ఆధిక్యతను నిలుపుకొనుటకు, ఏ విధముగ ఉపాయములు పన్నుచున్నదీ, అంతర్జాతీయ సమావేశములు, శాంతి ప్రణాళికలు విశదము చేయుచున్నవి. వివిధదేశముల స్వాతంత్ర్యమును శాంతిని, అభిలషించుచున్న భారతదేశము, ఈ వ్యూహములలో పాల్గొని ఏ ఒకరికిని అండగా నిలువజాలదు. ఆసియాలో తన భూగోళస్థితి ననుసరించి, ఇరుగుపొరుగు దేశములతో సన్నిహిత సంబంధముల నేర్పరుచుకొనగలదు. పూర్వము వారందరికీ, తన సంస్కృతిని వెదజల్లినట్లే ముందుకూడ చేయగలదు. ఆగస్టు తీర్మానముకూడ ఆసియా ఫెడరేషనును ఆశించినది. ఆటంబాంబును ఆధారము చేసికొని శాంతిని స్థాపించదలచిన ప్రపంచమునకు భారతదేశము నూతన సందేశము నివ్వగలదు.

సంపూర్ణ స్వాతంత్ర్యము రానంతవరకు, నెహ్రూ నిర్వచించినవి ఆశయములు మాత్రముగనే యుండి ఆచరణకు దూరముగ నుండక తప్పదు. అంతమాత్రము చేత వాటిసాధనకు తాత్కాలిక ప్రభుత్వము కృషిచేయలేదనుటకు వీలులేదు. యుద్ధానంతరము అంతర్జాతీయముగా తన ఆధిక్యత తగ్గుటవలన, తన పాలితదేశ ప్రజలతో రాజీపడి, వారిబలముతో తన ఆధిక్యతను నిలబెట్టుకొనుటకు బ్రిటను ప్రయత్నించుచున్నది. మధ్యప్రాచ్యములో అవలంబించుచున్న వైఖరి యూరపులోని పశ్చిమదేశములకూడలి నిర్మాణము దీనికి నిదర్శనము. కాబట్టి ఈ పథకములో, ఇరుకుకొనకుండ భారతదేశ వ్యక్తిత్వమును నిలుపుటలో తాత్కాలిక ప్రభుత్వము అతి చాతుర్యమును, చాకచక్యమును ప్రదర్శింపవలసియున్నది. అంతర్గత విషయములకన్న ప్రస్తుతము, అంతర్జాతీయ వ్యవహారములందే, బ్రిటనుతో విభేదములకు అవకాశమున్నది. ప్రజావిశ్వాసమును పొందిన భారతప్రభుత్వము ఆ సమావేశములలో తమ కనుకూలముగనున్న ప్రస్తుతము బ్రిటనుకు చాటును. ప్రభుత్వములో జిన్నాగారున్ననూ, లేకపోయిననూ వారికి పట్టింపు ఉండదు.

కొండజాతుల ప్రాంతాలు

సరిహద్దు రాష్ట్రంలో చేర్చాలని గఫర్ ఖాన్ సలహా

పెషావర్, సెప్టెంబరు 8: దేశంలో తాత్కాలిక జాతీయ ప్రభుత్వ మేర్పడినందున, సరిహద్దు రాష్ట్రంలో పక్కన ఉన్న కొండజాతుల ప్రాంతాలను కూడా చేర్చి ఏక మొత్తంగా ఒక రాష్ట్రం తయారు చేస్తారని ఆశిస్తున్నారని, సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ, ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌గారు అన్నారు.

"కొండజాతుల ప్రాంతాలు విదేశాంగ వ్యవహార శాఖ పరిపాలన కిందనున్నవి; ఇపుడీశాఖ మన చేతుల్లోనే ఉన్నది. ఈ మార్పు జరిగితే కొండజాతుల యొక్కయు సరిహద్దు రాష్ట్ర ప్రజల యొక్కయూ ఆర్థిక రాజకీయ స్థితిగతులు బాగుపడగలవని కొండజాతులకున్నూ, రాష్ట్రమందలి ఇతర ప్రజలకున్నూ సన్నిహితత్వ మేర్పడుతుందని ఆశిస్తున్నాను."

మదరాసు కౌన్సిలు

సభ్యులుగాని మంత్రులకు బిల్లు ప్రతిపాదించేహక్కు

గోవిందాచారిగారి ఆక్షేపణపై అధ్యక్షుని రూలింగు

మదరాసు, సెప్టెంబరు 9: మదరాసు కౌన్సిలులో నేడు ప్రశ్నోత్తరముల సమయమున రాయలసీమ విద్యార్థులకు వ్యవసాయ, వెటర్నరీ కాలేజీలలో తగిన స్థానాలు లేకుండుట గూర్చి పలుప్రశ్నలు వేయబడినవి. ఆంధ్ర, తమిళ రాష్ట్రాలను వేరుగా భావించి ప్రాతినిధ్యం నిర్ణయిస్తున్నాం గాని, సర్కారులు రాయలసీమను విడదీయజేయరియు, రాయలసీమ వెనుకబడియున్న భాగముగ రికార్డులు తెలుపుట లేదనియు, మంత్రి కుమారస్వామిరాజా గారు తెలిపిరి.

స్థానికసంస్థల చట్టం

డానియెల్లు తామసుగారు స్థానికసంస్థల చట్ట సవరణబిల్లు ప్రతిపాదించి, దాని అవసరం గూర్చి ఉపన్యసించిన పిమ్మట, ఎ. గోవిందాచారిగారు "యీ సభలో సభ్యులు కానివారు చట్టం ప్రతిపాదించరాద"ని ఆక్షేపణ తెలిపిరి. ఇండియాచట్టం 64 వ సెక్షనులో మంత్రులు పాల్గొన వచ్చునే యుందిగాని, చట్టములు ప్రతిపాదించ రాదనిరి.

అధ్యక్షులు, ఇండియా చట్టం ప్రకారం చేయబడిన నిబంధనలలో ప్రభుత్వసభ్యు లెవ్వరైనా పాల్గొనవచ్చునని గలదని చెప్పిరి.

బి. భీమారావుగారు, సదరు నిబంధనలలో సభ్యుడనగా నిర్వచనం కాన్సిలు సభ్యుడనే గలదనియు, కాన్సిలులో ప్రభుత్వసభ్యుడు చట్టములు ప్రతిపాదించే అధికారం యింకో కాన్సిలు సభ్యునికే ఒప్పగించవచ్చునుగాని, యింకోసభ సభ్యునికి కాదనియు చెప్పిరి.

ఓటింగుతప్ప తక్కిన పనులన్నింటికి యీ సభాసభ్యులుగానే మంత్రులందరు ఎంచబడుదురని మంత్రి తామసుగారనిరి. పాల్గొనడం అనగా చట్టం ప్రతిపాదించిన పిమ్మట చర్చలో పాల్గొనుట కాని, ప్రతిపాదించుటకు హక్కులేదని భీమారావుగారనిరి.

గోవిందాచారి, కేంద్రశాసన సభలో కూడ ప్రభుత్వసభ్యులు అసెంబ్లీలోనుండి తమ కార్యదర్శులను కాన్సిలుకి నామినేటు చేస్తారుగాని తామే కాన్సిలుల్లో పాల్గొనత. సం॥రాష్ట్ర శాసనసభలో యిట్టి ఆక్షేపణ అంగీకరించబడెను.

అధ్యక్షులపుడు యీ విషయమున, అడ్వకేటు జనరలు అభిప్రాయం లిఖిత పూర్వకంగా నుందని చదివి వినిపించిరి. అందు, ఇండియాచట్టం 64 సెక్షను ప్రకారం మంత్రులకివ్వబడిన అధికారానికి పరిమితి ఏర్పరుచుట కష్టమని, వారికి కాన్సిలులో ఓటింగు తప్ప అన్ని విధముల పాల్గొన అధికారం గలదని తెలుపబడెను.

తరువాత చట్టం ప్రతిపాదించుచు, మంత్రిగారు కారణోద్దేశములు తెలిపిన పిమ్మట భీమారావుగారు చట్ట ఉద్దేశములను (ప్రిన్సిపల్స్) ఆక్షేపించుచు ప్రసంగించిరి.

అధ్యక్షులు-చట్టం చర్చించాలను ప్రతిపాదనను - మీరు ఎదిరించుచున్నారా జ- లేదు. అయితే యీ చట్టంగూర్చి యిపుడు చర్చింపరాదు. క్లాజువారి చర్చలో మీ ఆక్షేపలు తెలుపవచ్చును.

మూల సిద్ధాంతములగూర్చి యిపుడే విమర్శించినచో క్లాజుల చర్చకు ఆలస్యముండదనియు, సిద్ధాంతములగూర్చి సభ్యుల అభిప్రాయం తెలుపుటకు అవకాశం యిపుడే 105 నిబంధన ప్రకారం యివ్వవచ్చుననియు, ఆర్. సూర్యనారాయణ రావు, వి. కె. జానుగార్లు సూచించిరి. అధ్యక్షుడు చర్చనంగీకరించిన పిమ్మట బి. భీమరావుగారు తమ ఉపన్యాసం కొనసాగించిరి.

"గత నాలుగైదేండ్లలో అధికారంలో నున్నవారు స్థానిక సంస్థలఓటరుల జాబితాలో యితరులు రాకుండా చేసిరి. కనుక వార్డులు సరిగా విభజించి ఓటరుల జాబితాలు సంపూర్ణంగా తయారుచేయండి, తిరిగి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపరాదు." అని భీమరావుగారు సూచించిరి.

డా॥ తామసుగారు తిరిగి 105 నిబంధనను సూచించు, తమ చట్టంలో స్పెషలాఫీసర్లను నియమించే అధికారం తీసుకొనుట, స్థానిక సంస్థలను పునరద్ధరించుట రెండేయూలో ద్దేశములుగాని, ఓటరులజాబితాలు సవరించుట కాదని, యీచర్చ యిపుడు కొనసాగింపరాదని చెప్పిరి.

సవరణలు ప్రతిపాదించుటకు వ్యవధి చాలదు కనుక, చర్చయిపుడు కొనసాగింపరాదని ఘనూకీగారు (లీగు) సూచింపగ, అసెంబ్లీలో ఆమోదింపబడిన చట్టం 6 వ తేదీనే సభ్యులకు అందజేయబడింది కనుక వ్యవధి చాలదనుటసరికాదని, అధ్యక్షులనిరి.

శ్రీ ఆర్. సూర్యనారాయణ రావుగారు మాట్లాడుతూ స్థానికసంస్థలకు ఎన్నికలు జరిగి కొత్తసభ్యులు పదవులలోకి వచ్చేందుకు ముందు ఆ సంస్థలకు స్పెషలు ఆఫీసర్లకు ఒప్పగించే పద్ధతిని వీరు ఖండించారు. ఇట్టి పద్ధతి బహుశా పార్టిని బలపరుతోటానికి జరిగినదని సందేహించుటకు అవకాశం ఏర్పడుచున్నదని ఆయన అన్నారు. డా. కే. జాన్‌గారు మాట్లాడుతూ యిల్లా అన్నారు. నామినేషన్ల పద్ధతి పూర్తిగా తొలగించి ఎన్నికలు జరిగేట్లు చూడడం మంచిదే. అట్టి ఎన్నికలు జరుగుటకు తగుమైన కారణం కలుగజేయుటకు యీ బిల్లు మూలాన ప్రయత్నించడం కూడా ఆక్షేపించ దగినదికాదు. అయితే మరతులు అమలుపరచడంలో ఏవైనా చిక్కులు సంభవించేయడల వాటిని ఎదుర్కొనుటకు ప్రభుత్వం యిట్టంవచ్చినట్లు చేయటానికి అధికారం పొందాలని కోరడం ఏమి న్యాయం? బిల్లులో ఇట్టి క్లాజు ఉండడం భావ్యంకాదు. ఏవో కొన్ని నిబంధనలు చేయటానికి అధికారం పొందకోరుట సమాజం కాని యిట్టంవచ్చినట్లు చేయటానికి అధికారం కావాలని అనడం యే నాగరికదేశంలో నైనా జరిగియున్నదా? గనుక 4 వ సెక్షనువిషయమై ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ యస్. రంగారెడ్డిగారు మాటలాడుతూ యీవిధంగా పలికారు. నామినేషన్లపద్ధతి తీసివేసి ఎన్నిక పద్ధతినే ఉండనిచ్చుటకు ఓటర్ల జాబితాలు తయారుకావటానికి వ్యవధి యిచ్చి ఎన్నికలలో ప్రాబల్యముగల ప్రెసిడెంటులయొక్క జోక్యం లేకుండా చేయటానికి యీబిల్లు ఆమోదింపచేయడం ముఖ్యమున్నారు.

శ్రీ కే. ఓ. ఆంతోనీగారు మాట్లాడుతూ ఎన్నికలు జరిగి కొత్త పార్టీ అధికారానికి వచ్చేవరకు పాత పార్టీయే సమాజంగా ఉంటున్నదని ఆలోచించకుండాయిపుడు స్పెషలు ఆఫీసర్ల క్రింద స్థానిక సంస్థలను ఎన్నికలు జరిగేవరకు ఉండనివ్వడం మంచిది కాదన్నారు. ఇది పార్టిని బలపరుచుకోడానికి పన్నినపన్నాగమని తోచుచున్నదన్నారు.

అబ్దుల్ లతీఫ్ ఘనూకీగారు మాట్లాడుతూ బిల్లు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా నున్నదని ఆక్షేపించారు. మధ్యకాలంలో స్థానిక సంస్థలకు స్పెషలు ఆఫీసరుగా ఎవరిని నియమిస్తారని ప్రభుత్వంవారు నిమ్మర్నగా తెలిపియుండకపోవడంవల్ల తమ అనుచరులైనవారికే ఆ పదవులకు నియమించి కాంగ్రెసు పార్టీ ప్రాబల్యమును ఎక్కువ చేసుకోటానికే యీ బిల్లు ఉద్దేశింపబడియున్నదని అట్టి బిల్లును ఎవరూ ఆమోదింపలేరనీ అన్నారు.

శ్రీ నారాయణమీనన్‌గారు బిల్లును బలపరుస్తూ మాట్లాడారు. ప్రతిపక్షంవారు తెలిపిన ఆక్షేపణలకు సమాధానం చెబుతూ అట్టి అపోహలకు ఏ మాత్రం తావులేదన్నారు.

మహ్మద్ ఇబ్రాహీంగారు ప్రసంగిస్తూ 1942 నుండి పనిచేసిన స్థానిక బోర్డులను రద్దుచేసి వాటికి ఒక స్పెషలు ఆఫీసర్లను నియమించుటకు ప్రయత్నించడం కాంగ్రెసు అభీష్టమును లైన అనుచరులకు అధికారస్థానాలలోనుంచి పార్టిని బలపరుచుకోడమే యగుచున్నదని యిట్టిది ప్రజాస్వామ్యపద్ధతికి విరుద్ధమనీ చెప్పారు.

మంత్రి జవాబు

స్థానికపరిపాలనాశాఖామంత్రి శ్రీ డేనియల్ థామస్‌గారు విమర్శలకు ఈ రీతిగా సమాధానం చెప్పారు. స్థానికసంస్థలకు సభ్యులను నామినేషను పద్ధతినిమానివేసి అస్థానాలకు ఎన్నిక పద్ధతి ప్రవేశపెట్టుట ప్రభుత్వ ఉద్దేశ్యమైనది. ఏదైనా శాసనం శాశ్వతమైనదిగా నుండేట్లయితే ఎప్పుడైనా ఏవైనా కష్టాలు సంభవించేయడల వాటి నెదుర్కొటానికి అవసరమైన చర్య తీసుకోటానికి అధికారం పొందడం వాడుకయున్నది.

అందువల్లనే నియమాలుచేసే అధికారము యీ బిల్లులో కోరకుండా సమయానికి తగిన రీతిని ఏమైనాచేయుటకు అధికారం పొందుటకు యీ బిల్లు తలపెట్టుచున్నది. ఈ సమాధానం ప్రతిపక్ష సభ్యుల ఆక్షేపణలను తృప్తిపరచునని అనుకొంటాను. బిల్లు మరతులు అమలు పరుచుటకు యిట్టి క్లాజు ముఖ్యమని నా అభిప్రాయం. అధికారులుగా నుండే అధ్యక్షుల జోక్యం ఎన్నికలలో లేకుండాచేసి స్వేచ్ఛతో ఎన్నికలు జరపాలనే దనుకటి స్థానికసంస్థలను రద్దుచేసి వాటి స్థానములలో స్పెషలు ఆఫీసర్లను నియమించుటకు బిల్లు తలపెట్టుతున్నది. మైనారిటీల హక్కులు రక్షించుటకు పూర్తిగా అవకాశం ఉండి తీరుతుందని ప్రభుత్వం తరపున చెప్పగలనని తెలిపి మంత్రిగారు తన ప్రసంగాన్ని ముగించారు.

అనంతరం బిల్లు మొదటి ప్రతిపాదన సభవారిచే ఆమోదింపబడినమీదట కాన్సిలు రేపు 8 గంటలవరకు వాయిదా వేయబడెను.

గాంధిజీ హెచ్చరిక

(1 వ తేదీ తరువాయి)

యిప్పుడు నా చెంతనున్నది. వైనాలెట్లు ఆమె యిచ్చటికి వచ్చినది. లండనులో బీదవారి ప్రాంతమునందు ఆమెనివాస మేర్పరుచుకొనియుండెను. రాండుటేబిల్ సభకు నేను అరిష్టమ్ కాల్లినప్పుడు తన నివాసములో నుండవలసినదని ఆమె నన్ను ఆహ్వానించెను. నేను ఆమె ఆహ్వానమును సంతోషపూర్వకముగా అంగీకరించి కింగ్‌స్లీ హాలును రాజభవనముగా భావించితిని. ఆంగ్లదేశములో ప్రతివస్తువుకు రేషనింగు యెట్లు నిష్కర్షగా అమలుచేయబడుచుండెనో, రాజనుండి ప్రధాని నుండి బీదవానివరకు అందరికి రేషనింగు యెట్లు వర్తించుచుండెనో, ఈ భారము వహింపప్రతివాడు యెట్లు గర్వించుచుండెనో ఆమె నాకు తెలియజేసెను. వీరు (ఆంగ్లేయులు) క్రమశిక్షణపొందినవారు. ఇంకా భారములకు యిష్టపడుటను యుద్ధము వారికి నేర్పినది. యుద్ధమువల్ల పాడైన ఐరోపా ఖండ దేశములలో కష్టములు మరింత దుర్భరముగా నున్నవి. శీతాకాలము వచ్చుచుండుటచే వారి కష్టములు యింకా యెక్కువగను. ఈనాడు ప్రపంచమరతయు అన్నము లేక అలమటించుచున్నది. ఇట్టి సందర్భమున వెలుతలివారి సహాయమునకై భారతదేశమొందుకు దృష్టులు నిగుడ్చవలెనో? ప్రతివాడు పూనుకొన్న రొండల మనకెట్టి కష్టమువుండదు. అవసరమైన దానికంటె యెవ్వరు ఒక ముద్దకూడ యెక్కువ తినరాదు. గోచిపాతయంత భూమికలవారి గూడ తమ భూమిలో ఆహారధాన్యములో, కూరగాయలో పండించవలెను. సం॥ కాలో లో 75 వేల ఫీగాల భూమి బీడుగా పడియున్నదని నాకు తెలిసినది. మనము పూసుకొన్న యెడల యిప్పటికంటె యెక్కువ ఆహారము పండించగలమని యిందువల్ల తెలిసికొనవచ్చును. తిరువాంకూరులో యింకా 15 కోజాలకు మాత్రమే ఆహారముకలదని తెలిసికొనుట నామనస్సు కెంతయు కష్టముగా నున్నది. ఇది సంపదతో తులదూగు దేశము. వినప్పటికి విదేశీయ ప్రభుత్వము, నగర ప్రజలు ద్రవ్యాపహరణముగా వించుట చే బీదలు నిరంతరముగా దరిద్రస్థితి యందున్నారు. మనము మనకు కావలసినంత ఆహారమును పండించుకొనగలమని చెప్పియుంటిని. ఇట్లనుటవల్ల దేనినైనను సరే మనము దుబారా చేయవచ్చునని అర్థము కాదు. పాలసముద్రములో మనమెప్పుడు ఈదులాడు చుండరాదు. ఇది భగవంతుని కొక్కనికే సాధ్యము. బీదలకుపాలు, నెయ్యి, నూనె సైతము కన్నుల కగపడకుండా పోయినందుకు నగర ప్రజలు సిగ్గుచేతలవంచు కొనవలెను.

ప్రతివాడు వడకవలెను

భారతీయులకు కట్టుకొనుటకు ఒట్టలు కరవైనవి. ఇట్టి స్థితి తొలగించుట సులభమని నేను తలచుచున్నాను. ఇంకను బిట్టల మిల్లులు ప్రారంభించుచుమనుటయైనా కొందరు కబుర్లు చెప్పుచున్నారు. కాని యిట్టి వేవియు మనకు అవసరములేదు. మన గ్రామములలో ఈ నాడు యిట్టి మిల్లులు కలవు. అవి చేతుల రూపమున, కదుళ్ల రూపమున, రాట్నములరూపమున, మగ్గములరూపమున నున్నవి. మన దేశములో వస్త్రనిర్మాణ కళ బహుప్రాచీనమైనది. ప్రతివాడు నూలు వడికిన యెడల యిట్టి అద్భుత శౌర్యములను నెరవేర్పవచ్చునో చరఖా సంఘాధ్యక్షుడనగు నాకు తెలియయున్నది. పుమ్మలములుగా ప్రత్తియెసుకుచేయగలిగియున్న మనము మిల్లులపై ఆధారపడవలసివచ్చుట శిగ్గుచేటు. ప్రతివాడు నూలు వడికి నాకు పంపవలెనని కోరుచున్నాను. దానిని నేయించి బీదల కిప్పించెదను. లేదా తగినంత నూలు నిచ్చువారికి దాని నమ్మించెదను. బట్టల సమస్యను పరిష్కరించుటలో ప్రతివాడు శక్తి వంచనము లేక తోడ్పడవలెను. పరిష్కార మార్గము మనచేతులలో నేయున్నది. నూతన ప్రభుత్వ సభ్యుల చేతులలో లేదు!

అ. ప్రె.

నాన్‌గెజెటెడ్ ఆఫీసర్లు

మద్రాసు ప్రభుత్వ ఉత్తర్వు

చెన్నపురి, సెప్టెంబరు 9: 40 రూ॥ల లోపల వారికి రూ 8 చొ॥న రూ 40-200 ల మధ్యన రూ 4 ల చొ॥న సెలవు నాన్‌గెజెటెడ్ ఆఫీసర్లకు ఇవ్వటానికి మద్రాసుప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారు.

జెట్టివాళ్లతో సహితంగా గ్రామోద్యోగులకు రూ 8/- చొ॥న సెలవు ఇస్తారు.

ఎస్. జి. ఒ. అసోసియేషనుకు రికగ్నిషను ప్రభుత్వంవారు రద్దుచేశారు.

డెవలప్‌మెంట్ కమీషనరు

రాష్ట్రప్రభుత్వంవారు వి. రామకృష్ణ ఐ. సి. యస్. గారిని కానీ రథోగారిని గానీ డెవలప్‌మెంట్ కమీషనర్‌గా నియమించినట్లు తెలుస్తున్నది.

బెజవాడలో పాకీవాళ్ళ సమ్మె విరమణ

9 మంది కమ్యూనిస్టులకు అరెస్టు వారంట్లు

బెజవాడ, సెప్టెంబర్ 9. బెజవాడలో మూసరోజులుగా సమ్మెచేస్తున్న మునిసిపల్ పాకీవాళ్లు ఇవ్వాళ ఉదయం 9 గంటలకు సమ్మెవిరమించి, పనులలో చేరారు.

స్థానిక జాయింటు మేజస్ట్రేటు, పాకీవాళ్లసమ్మె నాయకులైన 9 మందికమ్యూనిస్టులకు క్రి. ప్రొ. కో. 112 సెక్షన్ ప్రకారం నోటీసులుజారీచేసి వెంకట్రామశాస్త్రి, జె. సత్యనారాయణ, టి. పోతరాజు మొదలైన 7 గురిని కస్టడీలోకితీసుకొని నందిగామ సబ్‌జైలుకు పంపించారు.

పాకీవాళ్లసమ్మె విరమణసందర్భంలో అధికారులు, సమ్మెచేసినవారిని శిక్షించడం జరగదనీ, వారిమీద పెట్టిన కేసులు ఎత్తివేయడమవుతుందనీ సమ్మెచేసిన, కొలం, సెలవు నిలవున్నవాళ్లకు జీతం మీద సెలవుగానూ, మిగతావాళ్లకు జీతనష్టం సెలవుగానూ ఎంచబడుతుందనీ హామీ ఇచ్చారు.

కమ్యూనిస్టు నాయకులకు మేజస్ట్రేటు జారీచేసిన ఉత్తరువులో వారి ఉనికి ప్రజాశాంతికి భంగకరంగా ఉన్నదికనుకనూ, పనివాళ్లు పనులలోకి రాకుండా వారు అభ్యంతరపెడుతున్నారు కనుకనూ 6 మాసాలు జైలూ, వెయ్యిరూపాయలకు పూచీకత్తూ విధించబడింది.

మిగతా ఇద్దరూ ఊళ్లో లేనందున ఇవ్వాళ ఏడుగురినే అరెస్టు చేశారు.

బొంబాయి పరిస్థితి

వారంరోజుల కల్లోలంలో 232 మంది మరణం

బొంబాయి, సెప్టెంబరు 9. చెదురుమదురుగా జరిగిన రెండుమూడు సంఘటనలు మినహాయిస్తే ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇవాళ మధ్యాహ్నం వరకూ పరిస్థితులు శాంతంగానే ఉన్నవనిచెప్పవచ్చు. ఒకచోట ఇద్దర్ని కత్తితో పొడిచినారు. మరోచోట నిప్పుపెట్ట ప్రయత్నించారు. కుర్లాలో రాళ్లు రువ్వడం జరిగింది. ఇంతకు మించి ఎలాంటి కల్లోలమూ లేదు. విపరీత వర్షంవల్ల బొంబాయి వీధులు నీటిమయమై పోయినవి. ట్రాములు, బస్సులు నడవడానికి వీలుగాకుండా ఉన్నది. అతివేగకారణముగా కొన్ని దుకాణములు కూడా మూయబడిఉన్నవి. ఆదివారం రాత్రి 8 గంటలనుంచి ఇవాళ ఉదయం 8 గంటల వరకూ 8 అంగుళాల వర్షం కురిసినట్లు తెలుస్తున్నది.

ఇపుడు, బొంబాయి ద్వీపంలో, పోర్టులోనూ కింగ్స్ వే ప్రాంతంలోనూ తప్ప మిగతా అన్నిచోట్ల కర్ఫ్యూ ఉత్తరువు అమలులోఉన్నది. ఈ ఉత్తరువు 10 వ తారీఖు సాయంత్రంవరకు వెళ్లుతుంది; పరిస్థితి ఈలోగా ఎక్కువ బాగుపడకపోతే, ఉత్తరువుయొక్క కాలపరిమితి తప్పకుండా పొడిగింపబడుతుంది. గత ఆదివారం సాయంత్రం లగాయతూ ఈ 7 రోజుల్లోనూ మొత్తంమీద 232 మంది హతులైనారు; 716 మందికి గాయాలైనవి.

కలకత్తాలో శాంతి పరిస్థితి

కలకత్తా, సెప్టెంబరు 8 కలకత్తాలో ఈరోజంతా ప్రశాంతంగానే గడచిపోయింది; అని సాయంత్రం 7 గంటలకు వెంగాలు ప్రభుత్వము ప్రకటించింది.

కురికంటె ఎక్కువమంది వీధులో గుమికూడరాదన్న ఉత్తర్వును ఉల్లంఘించినందుకు, పోలీసులు కలకత్తా ఉత్తర ప్రాంతంలో సుమారు 100 మందిని అరెస్టు చేశారు. కర్ఫ్యూ ఉత్తరువును పాటించనందుకు కూడా కొంతమందిని అరెస్టు చేశారు. నిన్న నగరంలో 20 ప్రదేశాలు సోదాచేశారు; ఇటీవల అల్లరులలో లూటీ చేసిన సొమ్ము, సామగ్రి కొంత పట్టుపడిందని తెలుస్తున్నది.

లీగు కార్యాచరణ సంఘసమావేశము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: అ. భా. ముస్లిలీగు

సంప్రదించుడు

నరముల దౌర్బల్యమునకు, స్త్రీ పురుష సంబంధములైన సకల పురాణవ్యాధులకు సెక్సాలజిస్టు డా॥ నారూను మద్రాసు జి. టి. 24, బ్రాడ్వేలో నారూ హాస్పిటలునందు సంప్రతించుడు.

రోజూ ఉదయము 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 8 వరకు.
ఆదివారములు ఉదయము 8 మొదలు 12 వరకు మాత్రమే.
N. B. చికిత్స విషయమంతయు మిక్కిలి రహస్యముగా నుంచబడును.
జవాబుకు తపాలాబిళ్లలు పంపవలెను. పరిబీజము, మూలశంకవ్యాధులు, శస్త్రచికిత్స అక్కరలేకుండా వారము రోజులలో పరిష్కరింపబడును. సెం.1

శ్రీ ఆనందభవన్

సెం. 16, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

కాఫీ & భోజనహోటల్

పరిశుభ్రమై-దివ్యమైన-బహురుచిగల-భోజనము పెట్టబడును.
ఉ॥ 9-30 నుండి మ॥ 2-30 వరకు సా॥ 6 నుండి రా॥ 9-30 వరకు
రుచిగలమిఠాయి-దివ్యమైన కాఫీ, ఫలహారములు దొరుకును. స్త్రీలకు ప్రత్యేకస్థలము.

టీ పార్టీలకు సప్లయి చేయబడును.

ఎస్. ఎస్. జలగోపాల్ మద్రాసునుండి రంగూనుకు

సైస్టీమరు మద్రాసు రేవునుండి 1946 సెప్టెంబరు 19 వ తేదీగాని ఆ ప్రాంతములోగాని బయలుదేరును.

రంగూనుకు పోదలచిన ప్రయాణీకులు, ఐడెంటిటి సర్టిఫికెట్లును కలిగి యుండవలెను. అటువంటి సర్టిఫికెట్లన్నియు, మద్రాసు, 78, పూనమల్లి హైరోడునందున్న ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్సు వారిచే యెండార్సు చేయబడవలెను. ఇండియా గవర్నమెంటు, మరియు బర్మా గవర్నమెంటు వారిచే యివ్వబడిన సర్టిఫికెట్లకుగూడ యీ నియమము వర్తించును.

ప్రయాణపు ఛార్జీలు

	భోజనంతో.	భోజనం లేకుండా.
1-వ తరగతి	రు. 264/-	రు. 232/-
2-వ తరగతి	రు. 170/-	రు. 154/-
డెక్ తరగతి		రు. 32/-

దినపవారివద్ద వెంటనే బుకింగు చేసికొనుడు. సిండియా యేజంట్లు:
మెసర్సు, కె. పి. వి. షేక్ మహమ్మద్ కాదర్ అండు కంపెనీ
109, అంగప్పనాయకన్ వీధి, జార్జిటౌన్, మద్రాసు.
మరా:—వత్తిడి లేకుండుటకు ప్రయాణీకులు తమ టిక్కెట్లను తగినంత ముందుగానే తీసికొన ప్రార్థిరులు.

ఇండియా ప్రభుత్వంవారి
$3\frac{1}{2}$ పర్సెంటు
నాన్ టర్శినబుల్ లోనుల మార్పు
1946 సం॥రం ఆగస్టు 15-వ తేదీ నుంచి
1946 సం॥రం సెప్టెంబరు 16-వ తేదీ వరకు

(రెండు రోజులలో సహా)

(1) $3\frac{1}{2}$ పర్సెంటు. 1842-43 తాలూకా లోను
(2) $3\frac{1}{2}$ పర్సెంటు. 1854-55 తాలూకా లోను
(3) $3\frac{1}{2}$ పర్సెంటు. 1865 తాలూకా లోను
(4) $3\frac{1}{2}$ పర్సెంటు. 1879 తాలూకా లోను
(5) $3\frac{1}{2}$ పర్సెంటు. 1900-1 తాలూకా లోను

కలవారు

(1946 సం॥రం మే నెల 24-వ తేదీ నాటి నెం. డి/4765-బి/46 గవర్నమెంటువారి ప్రకటన ప్రకారం విడుదల నిమిత్తం ప్రకటించబడినది.)

సామాన్యమూల్యం గల తమ లోను పత్రాలను ఈ క్రింద ఉదహరించిన రీతులలో తమకు ఇష్టమైన రీతిగా మార్చుకొనవచ్చును:

(1) 3 పర్సెంటు. 1946 సం॥పు మార్పు లోను—
100 రూపాయలకు (నామకః) ఇన్యూ విలువ రు 100/-
లేక
(2) 1976 సం॥పు $2\frac{1}{2}$ పర్సెంటు లోను
రు 100 లకు (నామకః) ఇన్యూ విలువ రు 99 లు.

1946 సం॥పు 3% కన్వర్షన్ లోను 1986 సం॥రం సెప్టెంబరు 16-వ తేదీ లోపల విడుదల చేయబడదు; పెట్టుబడిదారులకు నూటికి 3 రూ. ల వడ్డీ చొప్పున నలభై సంవత్సరాలకు హామీకలదు.

దరఖాస్తులు: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలోను, ఇతరజోట్ల ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, అన్ని గవర్నమెంటు ట్రెజరీలలోను తీసుకొనబడును.

పూర్తి వివరాలకు ఈ ఆఫీసులకు, బ్రాంచీలకు, లేక ట్రెజరీలకు వ్రాయుడు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ ఫైనాన్సు డిపార్టుమెంటువారి ప్రకటన AC-78

మహామేధ్య పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

ఆపోనిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామేధ్య పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామేధ్య సైటో పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనపు దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్ద కిమిస్టులవద్ద దొరకును.
ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, సైనాబజారురోడ్డు, మద్రాసు.

అప్పాపురంప్రాజెక్టు-రైతుల యిబ్బందులు

రైతుకాంగ్రెసు నాయకులస్ రాయబారం

మద్రాసు, సెప్టెంబరు 6. గుంటూరు జిల్లా అప్పాపురం ప్రాజెక్టు ఏరియాలో స్వల్పకాలపు పంటలను మాత్రమే పండించాలని, గుంటూరుజిల్లా కలెక్టరు లోగడ ఉత్తర్వులు చేశారు. దానిపై రైతులు రైతుకాంగ్రెసు, ఆ ఏరియాలో యింత వరకు మురుగుపోయే వసతులు కల్గించలేదు గనుక ఆచట వర్షాకాలంలో పోతకు వచ్చు స్వల్పకాలపుపంటలను వేయవీలులేదు గనుక వర్షాకాలపు పంటలను వేసుకోడానికి అనుమతి యివ్వాలని కోరినారు

ఇప్పుడు ప్రభుత్వరైతులు కోరినట్లు దీర్ఘకాలపుపంటలు వేసుకోడానికి అనుమతి యివ్వ నిరాకరిస్తూ నవంబరు 10 వ తేది తర్వాత నీటిసప్లయి కావాలని కోరడానికి రైతులకు హక్కులేదనీ, నవంబరు 10 వ తేదీవరకు మాత్రం నీరు సప్లయిచేయబడుననీ, అందువల్ల స్వల్పకాలపు పంటలు వేయ వీలులేనిపక్షంలో నవంబరు 10 వ తేదీ తరువాత నీటి అవసరం లేని మధ్యరకం పంటలైనా వేసుకోవాలని అంతేగాని, ఆ భూములలో దీర్ఘకాలపు పంటలు వేయదలిస్తే అనిరైతుల స్వంత బాధ్యతపైనే వేసుకొంటున్నారనీ, మురుగువసతులు లోపించు మొదలైన స్కీములు పూర్తిగా గానే చూస్తామని వ్రాసినారు.

దీనిపై ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షు, కార్యదర్శులు యిరిగేషన్ శాఖా మంత్రి భక్తవత్సలంగారిని కలుసుకొని, ముందు మురుగువసతులు కలిగించకుండనే యిలాంటి ఉత్తర్వులు జారీచేయడం అన్యాయమనీ, పైపెచ్చు యిదివరకేఖాళ్లు పూర్తి అయినాయనీ, యిపుడున్న పరిస్థితులలో ఆ భూములలో దీర్ఘకాలపుపంట తప్పనిసరేమీపండించ సాధ్యంకాదనీకనీసం నవంబరు ఆఖరువరకైనా నీరు సప్లయి చేయుటవరకనీ, చెప్పినారు. మంత్రిగారు నవంబరు 10 వ తేదీ తరువాత నది లో నీరు నిల్వఉంటే రైతులు కోరితే యివ్వడానికి అభ్యంతరం ఉండదనీ, యింజనీయరు దగ్గరనుండి రిపోర్టు తెప్పించి రైతుల కోర్కెలు సానుభూతితో ఆలోచిస్తాననీ చెప్పినారు.

లింగాపురం చెరువు మరమ్మతు

ఆ సందర్భంలోనే కర్నూలు జిల్లా, కంభం తాలూకా లింగాపురం చెరువు క్రింద 8 సంవత్సరాలుగా, అసలు సాగు నిలిచిపోయిందనీ, చెరువు మరమ్మతు చేయకపోవడమే అందుకు కారణమనీ, ప్రభుత్వం వెనువెంటనే యీ చెరువు మరమ్మతుచేయించి మూడు సంవత్సరములు, ఎంతో కష్టపడుచున్న రైతులకు సహాయపడుటయే గాక అధికాహారోత్పత్తికి తోడ్పడడమగుననీ అధికాహారోత్పత్తిక్రింద యీ చెరువును మరమ్మతు చేయించవచ్చుననీ, యిరిగేషన్ శాఖా మంత్రిగారికి రైతు నాయకులు చెప్పినారు. దానిపై యీ విషయమై వెంటనే అవసరమైన చర్యతీసికొంటామని మంత్రిగారు సమాధానం యిచ్చినారు.

కంభం చెరువులంకలు సాగుచేసిన రైతులపై పెనాల్టీలు
రైతునాయకుల రాయబారం

మదరాసు, సెప్టెం 6 కంభం చెరువు లంకలపై ప్రభుత్వం విధించిన 4 వేల రూపాయిల పెనాల్టీలను గూర్చి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుకార్యదర్శులు రెవిన్యూ మంత్రి కరంతంగారిని కలుసుకొని అధికాహారోత్పత్తికి సాగును ప్రోత్సహించిన ప్రభుత్వమే పెనాల్టీలు విధించుట అన్యాయమనీ, పెనాల్టీ రద్దుచెయ్యాలనీ, కోరినారు. వరదవచ్చినపుడు, నీరు నిలచే లంకలు సాగుచేయ వీలులేదనీ, అలాంటి పాటిపై పెనాల్టీలు విధిస్తున్నారనీ, యీ విషయమై విచారించి అవసరమైన చర్యతీసికోవాలని చెప్పిరి.

కుటీరపరిశ్రమల అభివృద్ధి

శ్రీ వి. వి. గిరిగారి ప్రసంగం

మదరాసు, సెప్టెంబరు 8: "కుటీరపరిశ్రమలు దేశంలో పెద్దపెట్టున స్థాపించగలిగితే తప్ప దేశానికి మోక్షం ఉండబోదు. ఈ పరిశ్రమలు మంచి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తే తప్ప అవి యితర పరిశ్రమలతో పోటీ చేయలేవు." అని పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. గిరిగారు నిన్న సాయంత్రం మద్రాసు పరిశ్రమల సంఘపు 6 వ వార్షిక సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు శ్రీ శే. వెంకటస్వామినాయుడుగారు సభవారికి స్వాగత మిచ్చారు. శ్రీ ఎం. ఈశ్వరనయ్యంగారు నివేదికను చదివారు శ్రీ ఎం బాపినీడుగారు వందనాలు చెప్పినమీదట సభ ముగిసెను.

రామపాదసాగరం ప్రాజెక్టు

భక్తవత్సలంగారి తనిఖీ

"రామపాద సాగరం ప్రాజెక్టు (పోలవరం ప్రాజెక్టు అని మామూలుగా వ్యవహరింపబడేది) విజయవంతంగా కొనసాగించే విషయంలో మీ ఉభయ గోదావరి, జిల్లాలవారెంత ఆసక్తులైయున్నారో, మదరాసుప్రభుత్వంవారు కూడా అంతకన్నా ఎక్కువ ఆసక్తితో యున్నారు. ఈ ప్రాజెక్టువల్ల మీ జిల్లాలు సస్యశ్యామలములగు మాట నిజమే గాని, అంతకన్న ముఖ్యమైన సంగతి, ప్రస్తుతం ఆహారం విషయంలో లోటు ప్రాంతంగా యున్న మద్రాసు రాజధాని స్వయంపోషకమగుట; అందువల్ల సాధ్యమైనంత త్వరగా ఈ ప్రాజెక్టు పూర్తియగుటకు మద్రాసు ప్రభుత్వంవారు బాంధిస్తున్నారు. గాని, ఈ ప్రాజెక్టు విషయంలో ప్రకృతి కల్పించిన ఆటంకములున్నవి. గాని, ఇంజనీరింగు నిపుణులు వానిని ఎదుర్కొని, అధిగమించి ప్రాజెక్టు నిర్మాణము గావింపగలరని ఆశించుచున్నాను."

గత మాసాంతం పోలవరంలో జరిగిన బహిరంగ సభలో, మద్రాసు పబ్లికు వర్కుస్శాఖా మంత్రి శ్రీ భక్తవత్సలంగారు పై విషయములు నుడివిరి.

ఈ ప్రాజెక్టు స్థలము, యితర వివరములు పరిశీలించుటకు గత 31 ఉదయం మంత్రిగారు రాజమండ్రి నుండి కొవ్వూరు వచ్చి, అటనుండి కారులో పోలవరం వెళ్లిరి. మంత్రిగారితో ప. గోదావరిజిల్లా శాసనసభా ప్రతినిధులు శ్రీయుతులు మాగంటి బాపినీడు, అల్లూరి సత్యనారాయణరాజు, గొట్టుముక్కల వెంకన్నగారు, తూర్పు గోదావరి ప్రతినిధులు శ్రీయుతులు మ. పల్లంరాజు, కళా వెంకటరావు, శ్రీ. లింగరాజు, బి. యస్. మూర్తి, బిక్కిన వెంకటలక్ష్మం. న. రామభద్రరాజు, పి. పురుషోత్తంగార్లు, యస్. సత్యనారాయణరాజు (తూ. గో. జి. కాంగ్రెసు సంఘాధ్యక్షులు) శ్రీ యస్. తిరుపతిరాజు (ప. గో. జిల్లా కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శిగారు, పోలవరం తుంగభద్ర ప్రాజెక్టుల ప్రత్యేక చీఫ్ యింజనీరు రా. సా. యస్. గోవిందరాజయ్యంగార్, భవిశేశ్వరం సూపరింటెండింగు ఇంజనీరు రా. సా. కే. యం. రంగనాథంగార్లు యితరులు యుండిరి.

పోలవరం వెళ్లేత్రోవలో, గూటాల గ్రామంలో గ్రామస్తులు, హరిజనులు మంత్రిగారికి స్వాగతం యొసంగి, తమ కష్టములను దెల్పు మెమొరాండములను నొసంగిరి.

పోలవరమునకు 2 మైళ్లు నదికి ఎగువగా యున్న ప్రాజెక్టు నిర్మాణ స్థలమందు నిర్మింపబడిన వర్కుషాపులు, అచట ప్రస్తుతం కొనసాగింపబడుతున్న పరిశోధనలను మంత్రిగారు పరిశీలించిరి. ప్రాజెక్టు నిర్మించినచో అందువల్ల ఏర్పడు రామపాద సాగర మొంతవరకు విస్తరించుచో, ఏ ఏ గ్రామములు జలమయ మగునో నీరు భద్రాచలం శ్రీరామాలయమున కెంతవరకు ఎక్కువో మొదలగునవన్నియూ బాగుగా తెలియుటకు స్కీములు ననుసరించి మొదలు ఒకటి ఇంజనీరింగు శాఖవారు తయారు చేసి మంత్రిగారికి చూపించిరి. ప్రాజెక్టు నిర్మాణము పూర్తి అయినప్పుడు డాము లోతట్టు నీటి మట్టము ఎంతవర కుండునో అచటి కొండపైన గుర్తు లేర్పర్చి చూపించిరి. అవన్నియూ చూచినమీమ్మట మంత్రిగారు, సహచరులూ స్టీ మరుపై నదీమధ్యి మందున్న నందీశ్వరుని కొండకువెళ్లి నదిపై కట్టబడు డామునకు ఈ కొండ వాదాపు మధ్యగా యుండును. ఈ కొండ క్రిందప్రక్కలనుండి డాముగోడలు నదికిరువైపులనూ యుండు కొండలు ఆధారముగా నిర్మింపబడును. ఈ కొండపై యున్న దేవాలయము మట్టము సముద్రమట్టమునకు 140 అడుగులున్నది. అనగా యింకనూ డాము ఎత్తు 50 అడుగు లుండును. అనగా డాము నిర్మాణం పూర్తిఅగుపరికి ఈ కొండ, దేవాలయములన్నీ మునిగిపోవును. అలాగున ఈశ్వరుడు, వెంకటేశ్వరుడూ యిర్వురూ నేంచేసియున్నారు.

శ్రీ మంత్రిగారు, శ్రీయుతులు బి.ఎస్. మూర్తి, గొ. వెంకన్నగార్లు యితరులు స్థానుల నర్పించి, అర్చకు లొసంగిన ప్రసాదముల స్వీకరించి, మరల బయలుదేరి స్టీమరులో, నది కవతలివైపు డామునోడ ఆధారపడే కొండల రెండింటినీ చూచి పోలవరమునకు తిరిగివచ్చిరి.

గ్రామంలో స్వరాజ్యభవనస్థలమందు బహిరంగసభ జరిగెను. సభయందు తా. కాంగ్రెసు సంఘంతరఫున శ్రీ ప్ర. భ రంగాచారిగారు స్వాగతము సమర్పించిరి. అనంతరము పోలవరం రైతుల తరఫున, కోయలతరఫున వారి కష్టనిష్ఠురములు తెలియపరుస్తూ విన్నపాలు సమర్పింపబడెను.

శ్రీ లింగరాజుగారు పతాకోత్సవం చేసిరి. అనంతరం తా. కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ రాజారావుగారు, ఇదివరలో ఈ స్థలమందు నిర్మింపబడిన స్వరాజ్యాశ్రమభవనం, వరదలవలన కొట్టుకుపోయిందనీ, మరల దృఢమైనభవనం కట్టవలెననీ, తాలూకా కాంగ్రెసువారు కోరినమీదట శ్రీ కొన్నలగడ్డ వీరన్నగారు దమ్మలభవనం నిర్మించి యిచ్చిట కంగీకరించినారు. మంత్రిగారు భవనానికి శంఖుస్థాపన చేయాలనీ కోరారు.

మంత్రిగారు మంగళవాద్యాలతో భవన శంఖుస్థాపన చేశారు.

తర్వాత ప్రసంగిస్తూ మంత్రిగారు, ప్రస్తుత వరదగట్టుకులో తట్టున ఉన్న పోలవరం గ్రామానికి వరదబాధ తప్పించేందుకు ప్రత్యేకం రింగుబండు వేయవలసిందని గ్రామస్తులు కోరిన కోరిక ప్రభుత్వంవారు శ్రద్ధగా ఆలోచిస్తారనీ, కోయలు బందకట్టు విషయంలో తెలిపిన విషయాలూ శ్రద్ధతో ఆలోచిస్తామనీ, అన్నారు. శ్రీ మంత్రిగారి యుపన్యాసాన్ని జిలా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ మాగంటి బాపినీడుగారు తర్జుమాచేశారు. మంత్రిగారు శంఖుస్థాపన చేసిన బండి శాపీ బాపినీడుగారు వేలం వేయగా శ్రీ రాయుడుగారు రు 116/- లకు కొన్నారు. ఆ సొమ్ము భవన నిధి కివ్వబడింది.

భోజనానంతరం మంత్రిగారు యితరులు స్టీమరులోనికి తిరిగివెళ్లారు.

న్యాయపతిమాధవరావుగారి ఆంధ్రదేశ పర్యటనం

ప్రధానకళాకోవిదుడు శ్రీ న్యాయపతి మాధవరావుపంతులుగారి ఆంధ్రదేశ పర్యటన కార్యక్రమము ఇలా ఉంటుందని వైద్యుల రమణరావుగారు వ్రాస్తున్నారు.

11 తే బుధవారం రాత్రి బెంగుళూరులో బయలుదేరి 12 తే గురువారం ఉదయం మద్రాసు చేరుట. 12 తే సాయంకాలం కలకత్తామెయిలులో మద్రాసునందు బయలుదేరి 13 వ తేదీ మీదుగా 18 తే ఉదయం గుంటూరు చేరుట. 18 తే శుక్రవారం గుంటూరులో జరుగు భాషాప్రయుక్త రాష్ట్ర విభజన మహాసభ అధ్యక్షత వహించుట. 14 తే శనివారం సాయంకాలం గుంటూరులో గాంధీపార్కులో జరుగు బహిరంగ సభయందుపన్యసించుట. 15 తే ఆదివారం బెజవాడలో సాయంకాలం శ్రీ రామమోహన లైబ్రరీలో జరుగు బహిరంగసభ యందుపన్యసించుట.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గసమావేశము

శ్రీ మాగంటి బాపినీడుగారి లేఖ ప్రకటిస్తున్నారు:

ఈ నెల 12 వ తేదీన ఏలూరులో జిల్లా కాంగ్రెసు ఆఫీసులో ప. గో. జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశం జరుగును. అనేకముఖ్యవిషయములు చర్చించబడుతవి గనుక సభ్యులెల్లరు దయచేయ ప్రార్థన.

తాలూకా కాంగ్రెసు ప్రచారకులు

ప్రతితాలూకాలో కాంగ్రెసు ప్రచారమునూ, ముఖ్యముగా కార్మికులలో ప్రచారమూ సేవచేయుటకుగాను చేతనము లమీద ప్రచారకులను నియమించుటకు కార్యనిర్వాహకవర్గమువారు తీర్మానించి యున్నారు. ప్రచారము చేయుటకుత్సాహమూ పటుశీలమూ గలవారు జిల్లాకాంగ్రెసు కార్యదర్శికి దరఖాస్తులు పెట్టుకొనవలెను.

రైతులకు నీటిసదుపాయము

జిల్లాలో రైతులకు కావలసిన నీటిసదుపాయములను జిల్లాలోని శాసనసభ్యులూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కలిసి విచారించి ప్రభుత్వమునకొక ప్రణాళిక నివేదింపబడును. నీటిసప్లయి, మురుగువిషయములో ప్రజలకుగల ఇబ్బందులను జిల్లాకాంగ్రెసువారికి వెంటనే తెలియపరచవలెను. అక్టోబరు నెలలో ఇరిగేషన్ మంత్రిగారు మన జిల్లాలో సంచారము చేసెదరు.

జిల్లా కాంగ్రెసుసంఘ ఎన్నికల తగాదానుగూర్చిన విచారణ

ఈ నెల 10 తేదీనుండి 13 వ తేదీకి వాయిదా వేయబడెను.



మీకు కావలసిన రైసు హల్లర్లు, పిండిమిషనులు, నీకాయ మిషన్లు వంపు సెట్లు

వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
20/బి, యెర్రబాలుచెట్టి వీధి,
జి. టి. మదరాసు.

ఇండియన్ బ్యాంక్ లి

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్త్బ్రిడ్జిరోడ్, మదరాసు.
లోకల్ ఆఫీసులు:
సెంట్రల్ స్టేషన్ ట్రిప్లికేన్ మైలాపూరు. యెగ్మూరు క్యాగరాయనగర్. పాంటురోడ్డు, వరకువాకం కాంచీపురంలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాలలో బ్రాంచీలు కలవు. ఆఫీసులు కంపు బారిపేపు పండా చేయబడిన

మూలధనము	రు	68,71,800
కల్గించినమూలధనము	..	48,90,215
రిజర్వుఫండు	..	55,00,000
10-6-46 తేదీకి డిపాజిట్లు		17 కోట్లుపైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.
వివరములకు బ్యాంకు యే ఆఫీసునైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్.
కార్యదర్శి

T.B. 101

మదనకామేశ్వరలేహ్యం

ఇది మహాయోగి, ఆచార్యులు, ఎవిడ్డుతనం, ఇష్టిలేనివారు ఒకమాత్రము పెడంగనివారని అందరిని, మంచి కాలము వీర్యవంతత్వమును కలిగించుటలో అత్యుత్తమము 2 డబ్బీలు రూపాయ
2) తుంబుం పిల్లి రు 2/ పోస్టేజి ప్రత్యేకము
వి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి (నెల్లూరుజిల్లా.)

PHYNAZOL

The Ideal
SOLID DISINFECTANT
పెంటర్ కంపెనివద్దలో దొరకును.

½ పౌను డబ్బీ	రు	1/12/- ఒక్కొక్కటి
1 పౌను ..	..	3/4/- ..
5 పౌన్లు ..	..	15/8/- ..
10 పౌన్లు ..	..	30/8/- ..
50 పౌన్లు ..	..	3/- పౌను ఒకటికి.

½ పౌన్సు టిన్నులో డి. డి గూడ దొరకును.
టిన్ను 1 కి పెంటు 2-8-0
వివరములకు:

INDIA WATERPROOFING & PAINT WORKS
4½ DHARAMA ST. BANGALORE.

ప్రధానబ్యాంకులు:—(1) మైసూర్ అండ్ కూర్గు మెర్కంటైల్ రమణలాల్ అండ్ కో, మైసూరు. (2) మలబార్, కొచ్చిన్, తిరువనూరు. కోయంబత్తూరు, వైనాడు నీలగిరుల జిల్లాలు. పెరట్ల ఎ. సెన్సుకో, ఎమిలెడ్, కోయంబత్తూరు.

పంచబాణ రసాయనం

ధాతుపుష్టిని వెంటనే కలిగించును.
20 రోజులకు 40 మాత్రలు రు.10/-మాత్రం.
ప్రస్తుతము వాడుకలోనున్న 300 విధములగు ఆయుర్వేద మహౌషధములు దొరకును.
క్యాటలాగు ఉచితం.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం
బ్రాడీపేట — గుంటూరు
ప్రధాన చికిత్సకులు:
ఆయుర్వేదాచార్య శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి.

సీసాబిరడాలు

ప్రస్తుత ధరలు

నెంబర్లు	గ్రోసు ఖరీదు
000.00.0.1.2.3	రు. 12/-
4, 5, 6	రు. 1-0
7, 8, 9	రు. 1/12
6, 7 (పొడు)	రు. 1-0
8, 9 (పొడు)	రు. 1-4
14.15.16.17.18.19.20 (పెద్దవి మూతిబిరడాలు)	రు. 5-4

కనీసము రు 10/-లకు అర్డరు యివ్వవలెను. 10వరి ఉచితము. స్టాకిస్టు ఏజంట్లకు ప్రత్యేక రేట్లు. కాటలాగు యింగ్లీషులో వ్రాయవలెను.
COCHIN TRADING CO.,
Post Box 7803, CALCUTTA.

లిటిల్సు
ఓరియంటల్ బాం
నొప్పులకు పోట్లకు భారతదేశపు

అమోఘ చికిత్స.
కీళ్ల వాతము
తుంటి నొప్పి
నడుము నొప్పి
తల నొప్పి
బెణుకులు
కండరముల పోటు
పోగొట్టును
'దీనిని రాచినవెంటనే శమనము కలుగును'

వార్ధక్యమునగూడ యువకుడవుకమ్ము

చర్మాన్నంటుకొనియున్న నీ రోగిష్టి యాకారమును చూచి ప్రజలను అపహసింపనీయకు

యౌవనమునకు ఖరీదు
ఖరీదుకు యౌవనము

నీకు-జీవశక్తి అల్పప్రమాణములో ఉన్నా, నీవు-బలహీనుడవైనా, కృశించినా, అలసట నందినా, ఒకవారము రోజులపాటు 'రెజువిన్' వాడిచూడుము. జీర్ణమైన నీ శరీరానికి అవసరములైన ద్రవ్యములు నన్నిటిని 'రెజువిన్' పరిపూర్ణపరచగలదు. నరాలకూ రక్తానికీ, మనస్సుకూ, శాస్త్రీయమూ అయిన విటమిన్ ఆహారాన్ని అందించగలదు.

'రెజువిన్' ప్రతి ముఖ్యాంగమునకు ప్రసరించి నీర్జీవములైయున్న ఆయాగ్రంథులను బలపరచును. ఆకాల వార్ధక్య లక్షణమైన దేహ నిస్సారతను నిరోధించి, ప్రతి రక్త కణాన్నీ నూతనజీవశక్తితో నింపును.

'రెజువిన్' చికిత్స 2 విధములు. లోనికి, పెలుపలికి, వాడవలెను. దీనిలో నెట్టి రసాయన ద్రవ్యములు లేవు. ఇది శేషలము మూలికలతో తయారు కాబడినది.

'రెజువిన్' వైద్యులందరూ పేర్కొనుటవలన వేలమంది యుపయోగించుచున్నారు. ఏమందు పనిచేయకపోయినా, 'రెజువిన్' సూత్రము అద్భుతముగా పనిచేయుచు. ఎక్కడనున్నా ఒక యింట్లో దీనిని వాడితే చాలు, అపూరు పూరంతా దీనిని వాడుతారు.

వెల రూ 5/- ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.

AKSIRI DAWAKHANA, KLAN MAHAL,
(A. P.) POST BOX No. 41, DELHI.

అనుభవశాలులు

ఏతలనూనెను వాడెదరో

యంగవికి తెలుసును

కేశముల విశిష్టత స్పష్టంగా తెలుస్తూనే ఉంటుంది. సాధారణంగా ప్రతిమంగలి, మాడుమీద బట్టి వచ్చినవాడు, ఎట్టి కేశతైలముల నుపయోగించేది గమనిస్తూనే యుంటాడు. తనవద్దకు అలవాటుగా వచ్చే వానిని చూచినప్పుడల్లా "బహుశః మీరు తలకురాచేది ఫలానా నూనె కాదండీ" అని అంటూ వుంటాడు. కాని జబాకుసుమ్ వుపయోగించే వానితో మాత్రం "బహుశః"అని అనక్కర లేకుండానే నూటిగా మీరు జబాకుసుమ్ రాస్తారని అంటాడు.



పి.కె.సెన్.అండ్‌కాంపెనీ లిమిటెడ్,జబాకుసుమ్ హౌస్,కలకత్తా
TG J5/546

లక్షల కొలది ప్రజలు క్షౌరమునకు యితర వాటికంటె జిలెట్ పద్ధతినే యెందుకు అవలంబిస్తారు? ఎందువల్ల ననగా, అది నిర్దుష్టంగాను, త్వరగాను నున్నగాను క్షౌరం చేయును. ఒక్కొక్కప్పుడు జిలెట్ బ్లేడ్లను సంపాదించడం కష్టం. అయినప్పటికీ అవే మంచివి. వాటి తయారింపు యింకను మితంగానే వున్నది.

బ్లూ జిలెట్ బ్లేడులు
5 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు. 1-0-0
"స్టాండర్డ్" జిలెట్
10 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు. 1-8-0
జిలెట్ బ్లేడులు.

GILLETTE
Blades

Gillette

కార్మిలో

బాల సంరక్షణి

పిల్లలకు కలుగు మలబద్ధకము, అజీర్ణము, అతి యాకలి, నొప్పి, వ్రణము యివన్నియు లేకుండ కోగ మలమును నివారించుటయేగాక, మలోత్పత్తిని మరియాదగా నూనా జేయుచున్నది. పిల్లలకు ఇలాగుబలాన్ని, ఆరోగ్యకరంబుగాను జేయుచున్నది.

అన్ని బాటి బజారు దుకాణములందు లభ్యము.

కార్మిలో లేబొరేటరీస్ (రిజిస్టర్డ్) ఆఫ్ ఇండియా, 250 మద్రాసు
ప్రొప్రైటర్—కాశీ అయ్యర్ సన్సు, మద్రాసు
ఈ మందులో అన్ని కాయలుకలిసి వున్నవి.

దేవీపటములు

పూజార్హమైన అందమగు మూడు వర్ణములు కలిసిన దేవీపటములు.

(1) శ్రీ కంచికామాక్షీదేవి (శ్రీలలిత) శ్రీ చక్ర సహితం.

(2) శ్రీ దేవి (సౌభాగ్యదాయక వరలక్ష్మీదేవి.)

ప్రతికాపి అణాలు 8. పోస్టేజి సహా అ. 12.

విక్రయ ఏజంట్లు కావలెను.

డి. రామచంద్రక్,
87, నడుపేధి, సైదాపూర్, మదరాసు.

త్వరపడు,
రత్నపురుషరేఖ్యం
ఆంధ్రదేశమందుప్రప్రథమక్కీ.నా. జ్యోతిషోద్గ్రంథము.
ఈశ్వర ఫార్మసీ - రాజమండ్రి

ఇండియా రక్షణచట్టం ఈనెలాఖరుతో సమాప్తి

కొత్త ఆర్డినెన్సు అమలుకు ప్రభుత్వ పరిశీలన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6. ఇండియా రక్షణ చట్టం ఆయుర్దాయం పూర్తి అవుతున్నది. సెప్టెంబరు 30-వ తేదీ అర్ధరాత్రితో అఖరవుతుంది. యుద్ధసమయ అధికారాలలో పేడిని యథాప్రకారంగా కేంద్రప్రభుత్వానికి వుంచితే బాగావుంటుందోనని కొత్తప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ సంవత్సరారంభంలోనే ఇండియా ప్రభుత్వ చట్టాన్ని సవరణచేసి ఇందుకు అనుకూలమైన మార్పులు ప్రవేశపెట్టిన విషయం పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు. కేంద్రశాసనసభలో అవసరమైన శాసన నిర్మాణం చేయాలని ప్రభుత్వం మొదట తలపెట్టింది. ఇందుకై ధాదాపు 15 బిళులను సైతం తయారు చేసింది. కాని ఈ మధ్య ఏర్పడిన నవమంత్రిమండల కార్యనిర్వాహకానికి కేంద్ర శాసన సభ్యులను ఎదుర్కొనే ధైర్యం చాలక పోయింది.

కొత్త ప్రభుత్వం సెప్టెంబరు 30-వ తేదీన ఒక ఆర్డినెన్సును ప్రకటిస్తుంది. ఈ ఆర్డినెన్సుకల్ల ప్రభుత్వానికి ఇదివరలో వున్న రిక్విజిషన్ అధికారాలన్నీ యథాప్రకారం వుండగలవు. ఆర్డినెన్సు రెండు సంవత్సరాలపాటు అమలులో వుంటుంది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు భూమి రిక్విజిషన్ అధికారాలు వుంటవి. ఇండియన్ సివిల్ డిస్ప్లిక్ చట్టంలోని 90-వ సెక్షనులో ఇండియా రక్షణచట్టంలోని 6-వ సెక్షన్ను శాశ్వతంగా చేర్చివేస్తారు. కార్మికుల సమ్మెల విషయంలో ఇండియా రక్షణచట్టంలోని 81-వ నిబంధన స్థానే కొత్త ఆర్డినెన్సు పనిచేస్తుంది.

కొన్ని పరిశ్రమల అభివృద్ధి అధికారాన్ని కేంద్రీకరించడం గూడా జరుగుతుంది విదేశీ మారకంపైనా, మూలధన సేకరణ విధానంపైనా కంట్రోలు యథా ప్రకారంగా వుంటుంది. విదేశీ వ్యాపారపు కంట్రోల్ కూడా తొలగదు. విదేశీయుల చట్టం' కూడా 1947, జనవరి 18 వ తేదీన అంతమవుతుంది. దానిస్థానే కూడా ఈ ఆర్డినెన్సు మరొక నిబంధనను ప్రవేశపెడుతుంది. ఆహారం, కిరసనాయిల్, వస్త్రాలు మొదలైన కొన్ని ముఖ్య వస్తువులపై అఖిలభారత ప్రాతిపదికగా కంట్రోళ్లు అమలులోకి రాగలవు.

సింధు మంత్రివర్గ అవసానదశ

ప్రధాని ప్రలాపన

కరాచీ, సెప్టెంబరు 7: సింధు శాసన సభాధ్యక్షవర్గముల గురించి పండిట్ నెహ్రూ వైస్రాయికి ఉత్తరంవ్రాశాడని, ఢిల్లీ నుంచివచ్చిన ఒకవార్తను పురస్కరించుకొని, సింధు ప్రధాని ఘులామ్ హుస్సేన్ హిదయతుల్లా నేడొక ప్రకటన చేశాడు.

కాంగ్రెసు రాష్ట్రీయ స్వాతంత్ర్యాన్ని చులకనచేసి వివిధ రాష్ట్రములను తనకు లోబరుచుకొనడానికి వెనకాడదనీ, కాంగ్రెసు తన లక్ష్యసిద్ధికై రాజప్రతినిధిని కూడా ఒక సాధనంగా వినియోగించుకో వచ్చునని, హిదయతుల్లా భయం ప్రకటించాడు.

పండిట్ నెహ్రూ వైస్రాయిద్వారా సింధు గవర్నరును తన ఇష్టప్రకారం నడిపిస్తున్నాడని సంకీర్ణ పక్ష సభ్యులు కొందరు అప్పుడే అంటున్నారనీ, ఈ మాటలు నిజము అయితే, లీగు ఆశయాలు అన్నీ యథార్థము అయినట్లే అనీ, హిదయతుల్లా అన్నాడు.

"ముస్లింలీగు మంత్రివర్గాన్ని పడగొట్టడానికి వైస్రాయి సహాయమును అభ్యర్థిస్తున్నారనే సంగతిని స్పష్టం. మా మీద లీగు అనుయాయులకూడా సానుభూతిలేకుండాచేసి సింధులో క్విస్లింగులతో మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి చూస్తున్నారు కాంగ్రెసు బండారం ఇంతత్వరలో బైటపడ్డందుకు నాకు నిజంగా సంతోషంగా ఉన్నది. వైస్రాయి ఇలా పెడమార్గాన పడకూడదని మేము విజ్ఞాపిస్తున్నాము."

వివిధదేశాలలో భారత రాయబారులు?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7. ఇండియా ప్రభుత్వ విదేశ వ్యవహారాల, కామన్వెల్తు శాఖ వివిధదేశాలలోనూ ప్రత్యేక హోదాతో రాయబారులను నియమించే విషయమై ఆలోచిస్తున్నది. అన్ని ప్రముఖ రాజ్యాలలోనూ పర్యటనంచేసి ప్రచారం జరపడానికి ఒక సంచార సంఘాన్ని సైతం నియమించవచ్చు. ఈసంఘంలో ప్రముఖులు వుంటారని వినవస్తున్నది. యు. ప్రె.

కేంద్ర అసెంబ్లీ సభ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7. కేంద్రశాసన సభ సమావేశం నవంబరు 11-వ తేదీన ప్రారంభమై కావచ్చు. 15 రోజుల పాటు సమావేశమై, తర్వాత వాయిదాపేస్తారు.

డుడుమా ప్రాజెక్టు

ఒరిస్సా శాసనసభలో 16 వ తేదీనచర్చకువస్తుంది

(స్వకీయ విలేఖరి)

కటకము, సెప్టెంబరు 8. నిన్నటి దినం ఒరిస్సా ఎసెంబ్లీలో డుడుమా ఒడంబడికనుగురించి చర్చించకుండా ఆ విషయము చర్చించడానికి 16 వ తేదీకి వాయిదా వేయడము జరిగింది. అప్పుడు మాచ్‌ఖండు విషయములో ఒరిస్సా మద్రాసు ప్రభుత్వాల వారికి జరిగిన ఒడంబడికనుగురించి ప్రధానామాత్యుడు ప్రకటనము చేస్తాడు. ఆసమయములోనే డుడుమా విషయాన్ని గురించికూడా చర్చించి అంగీకరించడమున్నూ జరుగుతుంది. ఒడంబడికను గురించి రాష్ట్రీయ కాంగ్రెసుకమిటివారి నిర్ణయము మంత్రివర్గమువారికి అందడము ఆలస్యము అయినందువల్ల ఈ విషయము వాయిదా వేయవలసివచ్చిందని తెలుస్తూ ఉంది. రాష్ట్రీయ కాంగ్రెసు వర్కింగ్ కమిటివారు ఈ విషయాన్ని విచారించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఆ ఉపసంఘమువారు ఆయా విషయాలను విచారించి తయారుచేసిన నివేదికను రాష్ట్రీయ కాంగ్రెసు వర్కింగు కమిటి వారికి 6 వ తేదీన అందచేసినారు. వర్కింగు కమిటివారు నిన్న సమావేశము అయి రోజు రోజు అంతా డుడుమా ఒడంబడిక విషయములో ఉపసంఘమువారు తయారు చేసిన నివేదికను గురించిన్నీ హెరకుడ్డను విషయములో సంబలపూరు కాంగ్రెసు వాదుల అభ్యంతరాలను గురించిన్నీ యోజించినారు. డుడుమా ఒడంబడిక విషయములో ఈ దిగువ అంశాలు చాలా ప్రధానము అయినవి. (1) సరిహద్దుల విషయము. (2) ఒడంబడిక చెల్లతగిందా లేదా అనే విషయమున్నూ ఒడంబడికను రద్దుచేయవలెనా లేక సవరణచేయవలెనా అనే విషయమున్నూ (3) సాంకేతిక విషయాలు ఆర్థిక విషయాలు ఈ అంశాన్ని విచారించడానికి వర్కింగ్ కమిటీవారు వేరే ఒక సంఘాన్ని నియమించినారు.

ఈ సందర్భములో మద్రాసు అధ్యక్షుల్ల ప్రభుత్వమువారున్నూ, ఒరిస్సాప్రభుత్వమువారున్నూ సరిహద్దుల తగాదాను గురించి సర్ బి. యన్. రావుగారు చేసిన తీర్పుప్రకారము ఒడంబడిక చేసుకొన్నారు. ఆ ఒడంబడికకు ఈనాటి రెండుప్రభుత్వాలవారు బాధ్యులా లేక ఆ ఒడంబడికను తోసివేయడము లేక ఆ ఒడంబడికలోని అంశాలను సవరణ చేయవచ్చునా అనే విషయము ముఖ్యముగా కాంగ్రెసు కమిటీవారు యోజించినారు:

సాంకేతికార్థిక విషయాలను యోజించడానికి బి. దాసుగారిని సారంగధరదాసుగారిని నియమించినారు. వీరు హెరకుడ్డను విషయములో సంబలపూరు కాంగ్రెసుకమిటీవారు చెప్పిన అభ్యంతరాలను అన్నిటినీ విన్నారు. ఇప్పుడు జాతీయ ప్రభుత్వము కేంద్రములో ఉండనిన్నీ అందువల్ల దేశహితమయిన విషయాలను వారు పాడుచేయరనీ ఈకమిటి వారు చెప్పినారు.

ద. మండలాల ఇంజనీరింగు కాలేజి

దక్షిణమండలాల ఇంజనీరింగు కాలేజికి విశ్వవిద్యాలయమువారి అనుమతి పొందుటకు వ్యవధి చాలలేదు గనుక ప్రస్తుతము 50 మంది విద్యార్థులతో గిండీలోనే ఏర్పాటు చేసినట్లనియు, కడపలో స్థాపించుటా, అనంతపురంలో స్థాపించుటా అనుదానిని విషయం యింకా నిర్ణయం కాలేదనియు కె. నాగయ్యగారి ప్రశ్నకు బదులుగ శాసన సభలో తెలుపబడెను.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 9:

వేరుసెనగ: (581 పౌ॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్ (సీల్స్‌టాక్సుతో సహా) పస్తు మదరాసువెల 97-0-0.

ఇంగ్లీషుకాండి (500 పౌను గలది) 1-8 చెక్కురకంస్టాపులేదు. ఎక్సు పెల్లర్ (సీల్స్‌టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" 226-0-0 227-0-0 "బజారు" 280-0-0 పెంకాయనూనె 88 పౌను గల డబ్బా 85-4-9 అముదనూనె డిశెవరి ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 270-0-0 చక్కెర:ఉయ్యూరు "ప్యారీ" 52-6-7, మోతిహారీ 52-8-10. హుట్వా 52-8-9.

బంగారు-కండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పరను 1 కి ఎడ్వర్డు బొమ్మ వెల 68-4-0 పెట్లాబంగారు తులం 101-4-0 మూసబంగారు 103-4-0 నీమ కండి తులము 100 కి (రెడి) 167 కి 0 తులం కండి 1 కి 1-11-6

దీనితో సమానమయినది ప్రపంచములో లేదు

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.

కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), ఢిల్లీ.

మరా:—యీక్రింది వ్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకువిచ్చేసి అన్ని విషయములలోను సందేహనివృత్తి జేసుకొనవలెను.

(అడ్వర్‌టైజర్)

కొలదికాలముక్రిందట పండిట్ శాహూర్ దత్ శర్మ వైద్యభూషణుడుకు, ధనాల్‌పూర్ నవాబుయొక్క మామగారను ఖలీఫాహుత్ మొహమ్మద్ ఖాన్‌గారికిని జరిగిన సంభాషణను "లేక ఉపకారిణ్," యిటీవల ప్రకటించినది.ఒక ముసలిగొల్లవాడు కృష్ణాతి కొండలయందు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పొరబాటున ఒకసారి పుచ్చుకొనెననియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మజీతో చెప్పినట. శర్మజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధముయొక్క ప్రక్రియను తెల్సుకొనగల్గెను. మేముకూడ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశజెందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే సత్తువ, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియనష్టము, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపొర, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలన్నూ, స్త్రీల ల్యూకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. కే. యస్. ఏ. ఎం. వి. యస్ యి., సూపరింటెండెంటు, పెరియార్ డాం జాక్ విల్లా(మద్రాసు)మహాశక్తిదాత వాడుటవల్ల జాటుమందులలో తనపగల అవసమ్మకము పోయినదని, తూకము 12 పౌనులు హెచ్చెననియు తెలిపిరి. రంగూన్‌లోని కే. కే. దత్తగారికి చిరకాలముగానున్న మూలవ్యాధి పోయెను. భోపాల్, రాజమండ్రి, బాల్హాకండ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణమును కాపాడెనని తెలిపిరి. బరేలీయందలి ఆర్. యస్. గారికి అతిమూత్రవ్యాధి నిమ్మళించెను. ఆఫ్రికాలోని ఆర్. యస్. సందస్‌గారు ప్రపంచమున దీనితో సమానమైన ఔషధములేదని జాబ్రచ్చిరి.

పైవారుగాక, కాశ్మీర్ యొక్కగవర్నరు, కే. బి. పి. హెచ్. కపీరుహమ్మద్, రాజబహదూర్ ఆఫ్ కాలింపూర్ స్టేట్, పెద్దలక్షవారు మహాశక్తిదాతను కేవోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మూసేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:-20 తులి స్వచ్ఛమైన ఉప్పు పా॥, 1 తులి స్వచ్ఛమైన తెల్ల వాళి, 1½ మామ భీమసేని కర్పూరము ఘృత కుమారి రసంలో కల్పి నూరి రేగ్గల పిడకలతో పుటము పెయ్యవలెను. దానిని ఒకతులం పారశాళ వర్కి, 1½ మామ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైపటాలే పుటము పెయవలెను. మూడవసారి ఒకతులము శుద్ధి చేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మామచేర్చి నూరి వాల్లవసారి ఒకతులి స్వచ్ఛమైన గంధకామ్లసారం, 1½ కర్పూర్ భీమసేని, మామచేర్చి పుటముపెయవలెను. మరల పై వాల్లందిధములు తిరిగి వాల్లనేసార్లు చేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. దానిని ఎండబెట్టి, పరికిసరి "ఇంద్రబాధం" చేర్చి, ఒక ఇనుప పెనము మీద కాల్చి, "ఇంద్రబాధం" మసిని తీసివేసి, మందును మెత్తగానూరి, తర్వాత ఒకటుంబ్లో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి బాల్లు మాసము అంచిన పెనుక తీసి ఉదయం ½ రతి, సాయంత్రం ½ రతి చొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 60 దినములు సేవించవలెను. ఇతర వివరములు తెలిసికొనగోరువారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మోతాదులు (40 రోజులకు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజి చేర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు అర్డరుతోపాటు 12 పిల్లింగులు మనియార్డరు ద్వారా గాని, లేక పోస్టల్ అర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawapora (U. P.)
H. O Shahjahanpur,

Our Agents.—
1. Mr. Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khan Baoli, Delhi.
3. Mr. C. J. Madappai, Roman Catholic Church, Pappiniseri, (P. O.) N. Malabar (S. I.)

మా ఔషధము పోలిన యితర ఔషధములకు మోసపోకుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు

యునిటీ బ్యాంకు

3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లలో

ధనమును పెట్టుబడిపెట్టుడు.

★ జారీచేయు ఖరీదు రు 100/- లకు రు 92/8
★ వడ్డీ 2.7% సాధారణ వడ్డీ
★ రూల్సులో తెలిపిన రేట్లు ప్రకారము వడ్డీతో. 10 రోజుల నోటీసుమీద పూర్తి మొత్తము తిరిగి చెల్లించబడును.

పూర్తి వివరములకు:—

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్సుచేంజి ప్లేస్, కలకత్తా లేదా బ్రాంచీలలో దేనికైనను

810-11, లింగచెట్టివీధి, మదరాసు :
కే. ఆర్. కే. అయ్యంగార్, మేనేజరు.

సాతారాపేట (సబ్ ఆఫీసు)
ఆర్. వేణుగోపాల్, మేనేజరు.

కావలెను

ఈ క్రింది వృత్తులకు అనుభవము గల పనివారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

మద్రాసు రాయపురములోని స్ట్రాతీకో-ఆపరేటివ్ ఇంజనీరింగు వర్కుషాపునకు,

1. ఫిట్టర్సు, 2. వర్కుషాప్ మెకానిక్సు, 3. టర్నర్సు, 4. పాటరన్ మేకర్సు మరియు 5. కమ్మరపనివారు - లోగడ యుద్ధంలో పనిచేసినవారు మాత్రమే దరఖాస్తు చేసికొనవలెను.

మద్రాసు కో - ఆపరేటివ్ లేబర్ కాంట్రాక్టు సొసైటీకి

మేస్త్రీలు (ప్రభుత్వము లేదా పెద్ద ప్రయివేటు కంట్రాక్టరులవద్ద కట్టడపు పనిలో అనుభవము గలవారు). లోగడ యుద్ధంలో పనిచేసినవారికి ప్రాముఖ్యత మొసంగబడును.

అర్హతల వివరములు, అనుభవము మున్నగు వానిని తెలుపుచు, దరఖాస్తులు 1946 అక్టోబరు 1-వ తేదీనగాని, అంతకుపూర్వముగాని డైరక్టరుకు చేరులాగున పంపవలెను.

డైరెక్టర్ ఆఫ్ రిసెటిల్మెంట్ ఎంప్లాయిమెంట్,
1/6, నుంగంబాకం హైరోడ్, మద్రాసు.

గుఱ్ఱంమార్కు
అమ్మదాంజనము

అమ్మదాంజన్ డిపో,
పో.బా. నెం. 654, రాయపేట, మద్రాసు.

A quick remedy for **FILARIA**

ARSENO-TYPHOID

అన్నిరకములైన ఫైలేరియావ్యాధులను నివారించుటకు నిరూపితమైన శక్తిసామర్థ్యములుగల ఔషధరాజము. ఇది అన్ని జబ్బులను అదుపులోనుంచి నెమ్మదింపచేయగలదు. బాధను తొలగించును. క్రొత్తయుత్సాహము చేకూర్చును.

CALCUTTA CLINICAL RESEARCH ASSN. Ltd., 6, chowringhee Rd, Calcutta.
Branch • SITABALDI, NAGPUR.

టెండర్లు

బెజవాడ మునిసిపాలిటి

మునిసిపల్ ఆఫీసుకు కొయ్య సామానులు సప్లయిచేయుటకు సీలు చేయబడిన టెండర్లు 17-9-46 తేది సాయంకాలం 4 గంటలవరకు బెజవాడలోని, బెజవాడ మునిసిపాలిటీ కమిషనరుగారిచే తీసికొనబడును. రు. 400/-డిపాజిటు. దరఖాస్తు ఫారమునకు రెండురూపాయలు పంపుచూ, స్పెసిఫికేషను, మరఇతర యీక్రింది పంతకముదారుకు వ్రాయుడు.

(సం.) కె.ఆర్.కె. చౌదరి,
కమిషనర్.

కనపడుటలేదు

మతుకుమల్లి మోహనరావు అను 22 సంవత్సరాల కుర్రవాడు సుమారు 4 వెలలక్షతం కట్టుబట్టలతో మనోవ్యాధులతో ఇల్లువిడిచి వెళ్లిపోయినాడు ఎర్రగా నుండును. ఇంజర్మీడియేటు క్లాసు చదివెను. ఇంగ్లీషు బాగా మాట్లాడును. ఇర్కవలుడు. క్రాపు. పరిస్థితినాడ తెలిసినవారికి బహుమతి ఇవ్వబడును.

ఎం. వి. రామారావు, బి.ఏ.,బి.ఎల్.
నాజర్‌పేట, తెనాలి.

రు 1000లు బహుమతి

బహిష్టు ఆగిపోకే విధానంకనండి. ఎంత కాలమునుంచి ఏ కారణముచే నిలిచినను మెన్సోలైన్ మాత్రలు ఆగిపోయిన బహిష్టును అంస్యమైన బహిష్టును తిరిగి ఆరంభింపజేయును. రు. 5/8/-బి. మరుకఱపి గుణ మిచ్చి తాగుచేయువారి రు 12/4/-బి.

సంతానని రోధము

'చంపా' సహజమగు రీతిని 5 సంవత్సరముల వరకు సంతానవిరోధము గ్యారంటి చేయును. ఖరీదు రు 5/4/-బి భార్యతానికి రు 10/4/-బి మాటికి మూడుపాళ్ల గ్యారంటీ.

మెన్సోలైన్ గాని చంపా గాని గుణ మివ్వలేనని బుజాపుచేయువారికి రు 1000/-బి బహుమతి.

Kaviraj L. Singha, B R. V. B. 5 (2-70)
(A P.M) Gowalmandi Lahore.

మద్రాసు చేనేత వస్త్రముల (ధరల కంట్రోలు) ఆర్డరు

1946 సెప్టెంబరు 5 నుంచి ధరలు నిర్ణయించి అమ్మవలెను.

తెలుగులో వివరముగా వ్రాయబడిన ఆర్డరుకొరకు మనియార్డరు ద్వారా ఒకరూపాయి పంపిన పంపబడును.

భృగుబండ వెంకటసుబ్బారావు,
తెనాలి.

Edited, Printed & Published by S. Sambhu Psarad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.